

పురావస్తు ప్రదర్శన శాలలో శిల్పసంపద విశేషాలను ఇంటాక్ చైర్మన్‌కు వివరిస్తున్న ఈమని శివనాగిరెడ్డి

వారసత్వ సంపద రక్షణే లక్ష్యం

- నేడు విజయవాడలో చాప్టర్ ప్రారంభం
- అమరావతి పర్యటనలో ఇంటాక్ చైర్మన్ అశోక్‌సింగ్

అమరావతి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): దేశంలోని వారసత్వ సంపద పరిరక్షణే తమ లక్ష్యమని ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్(ఢిల్లీ) చైర్మన్ అశోక్‌సింఘాల్ ఠాగూర్ తెలిపారు. చాప్టర్ డివిజన్ డైరెక్టర్ అరవింద్ శుక్లాతో కలసి అశోక్ సింఘాల్ శనివారం వారసత్వ అమరావతిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఇంటెక్ కార్యకలాపాలు నిర్వహించేందుకు విజయవాడలో చాప్టర్‌ను ఆదివారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వారసత్వ సంపద పరిరక్షణ లక్ష్యంగా విజయవాడ చాప్టర్‌ను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. పురావస్తు ప్రదర్శనశాల, మహాచైత్యం, అమరేశ్వరాలయాన్ని వారు పరిశీలించారు. అమరావతి మహాచైత్యానికి చెందిన విలువైన శిల్పసంపద లండన్ మ్యూజియంలో ప్రత్యేక గ్యాలరీలో భద్రపరచబడి విశేష ఆదరణ పొందుతుండగా ఇక్కడ శిథిలమైన శిల్ప భాగాలు దర్శనమిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థపతి, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు జాస్తి వీరాంజనేయులు, ప్రదర్శనశాల సూపరింటెండెంట్ సూర్యకుమార్, ఇంటాక్ సభ్యులు మేకల రవీంద్రబాబు, గుంటూరు జిల్లా కన్వీనర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

6 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల

విజయపురిసౌత్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి సాగర్ ప్రాజెక్టుకు వరద నీరు వస్తుంది. దీంతో ప్రాజెక్టు అధికారులు శనివారం నాగార్జున జలాశయంలోని 6 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. కాగా జలాశయం నీటిమట్టం 590.00 అడుగులు ఉంది. ఇది 312.04 టీఎంసీలకు సమానం. కుడి కాల్వ ద్వారా 10,040, ఎడమ కాల్వ ద్వారా 7353, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,982, 6 క్రస్ట్‌గేట్లను 5 అడుగులు మేర ఎత్తి 48,600 మొత్తం ఔట్‌ఫ్లో 1,01,175 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి సాగర్‌కు 1,01,175 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.



క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

మళ్లీ రైతుబంధు



- అన్నదాతలకు మరింత మేలు

గతంలో రూ.140 కోట్లు రుణాలు

రైతుబంధు పథకం కింద 2014-19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం ఏడాదికి దాదాపు రూ.140 కోట్లు రుణాలను అన్నదాతలకు ఇచ్చింది. రైతులకు ఇచ్చే రుణాలపై తొలి ఆరు నెలల పాటు ఎటువంటి వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేకుండా రైతుబంధు పథకాన్ని అమలు చేసింది. ఆరు నెలలు తర్వాత నుంచి దిగుబడులను అమ్ముకునేంత వరకు రైతులు 12 శాతం వడ్డీ చెల్లించేవారు. రుణ సౌకర్యం లక్ష వరకు అప్పటి టీడీపీ ప్రభుత్వం అవకాశం కల్పించింది.

28 యార్డులు.. రూ.60 కోట్లు లక్ష్యం

బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాల పరిధిలో మొత్తం 28 వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో గిడ్డంగులు ఉన్నాయి. ఆయా యార్డుల పరిధిలో రైతుబంధు పథకాన్ని ఈ ఖరీఫ్ దిగుబడులు వచ్చే సరికి ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు జిల్లాల పరిధిలో ప్రస్తుతానికి దాదాపు రూ.60 కోట్లు రుణాలను ఇవ్వాలనేది లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఇప్పటికే మండలాల వారీగా వచ్చే పంట ఉత్పత్తులను అంచనా వేస్తున్న మార్కెటింగ్ అధికారులు రైతులకు ఎంతమేర రుణాలు ఇవ్వాలి.. దిగుబడుల నిల్వలకు గిడ్డంగుల్లో సౌకర్యాలపై కసరత్తు చేస్తున్నారు.

- దిగుబడుల నిల్వపై రుణ సౌకర్యం పథకం పునరుద్ధరణకు ప్రభుత్వ నిర్ణయం
- ఖరీఫ్ దిగుబడుల నాటి నుంచే అమలుపై కసరత్తు
- రైతులకు మేలు చేసే పథకాన్ని నిలిపేసిన వైసీపీ ప్రభుత్వం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ప్రకృతి వైపరీత్యాలు.. తెగుళ్లను అధిగమించి అష్టకష్టాలు పడి సేద్యం చేసి మంచి దిగుబడులు వచ్చేనాటికి మార్కెట్‌లో సరైన ధర లేకపోతే అన్నదాత పడే వేదన అంతాఇంతా కాదు. ఒక వైపు పెట్టుబడుల కోసం అధిక వడ్డీకి తెచ్చిన అప్పులు తరుముతుంటే గత్యంతరం లేని పరిస్థితుల్లో దిగుబడులను అయినకాడికి అమ్ముకుని నష్టాలు మూటగట్టుకోవడం రైతులకు పరిపాటిగా మారుతోంది. ఈ పరిస్థితి మారాలని 2014-19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం రైతుబంధు పథకానికి శ్రీకారం చుట్టింది. దిగుబడుల సమయంలో బహిరంగ మార్కెట్‌లో రైతు ఆశించిన ధరలేకపోతే ఉత్పత్తులను మార్కెట్ యార్డు గోదాముల్లో నామమాత్రపు అద్దెకు నిల్వ చేసుకునే సదుపాయం కల్పించడంతో పాటు సదరు పంటకు మార్కెట్ విలువలో 75 శాతం రుణం రూపంలో ప్రభుత్వం

(మిగతా 6వ పేజీలో)



రైతుబంధు అమలయ్యే యార్డులు	
బాపట్ల జిల్లా:	రేపల్లె, కూచినపూడి, పర్చూరు, అద్దంకి, బాపట్ల, వేమూరు, చీరాల, సంతమాగులూరు
పల్నాడు జిల్లా:	వినుకొండ, చిలకలూరిపేట, సత్తెనపల్లి, క్రోసూరు, గురజాల, రొంపిచర్ల, ఈపూరు, దుర్గి, పిడుగురాళ్ల, నరసరావుపేట, దాచేపల్లి, పెదకూరపాడు
గుంటూరు జిల్లా:	గుంటూరు, తెనాలి, పొన్నూరు, దుగ్గిరాల, తాడికొండ, మంగళగిరి, ఫిరంగిపురం, ప్రత్తిపాడు



రూపుదిద్దుకుంటున్న రెంటచింతల రైల్వేప్లాట్ ఫారం

రూ.1 కోటితో ఆధునికీకరణ

- రెంటచింతల రైల్వేస్టేషన్‌కు మహర్దశ

రెంటచింతల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): బ్రిటీషు కాలం నాటి రెంటచింతల రైల్వేస్టేషన్‌కు మహర్దశ పట్టనున్నది. రూ.కోటి నిధులు మంజూరు కాగా రైల్వేస్టేషన్ నూతన హంగులను సంతరించుకుంటున్నది. గత కొద్ది రోజుల నుంచి ఆయా పనులు ఊపందుకున్నాయి. శిథిలావస్థలో ఉన్న ప్లాట్‌ఫారం విస్తరణ, 1.67 మీటర్ల ఎత్తులోని ప్లాట్‌ఫారంను 8 అంగుళాలు ఎత్తుపెంచడం లాంటి పనులు జరుగుతున్నాయి. 260 మీటర్ల పొడవు ఉండేలా ప్లాట్‌ఫారంను నిర్మించి టైల్స్ వేయనున్నారు.టిక్కెట్లు ఇచ్చే కౌంటర్ ముందు వైపు యూ ఆకారంలో సీసీ(సిమెంట్ కాంక్రీట్) వేయడం, తాగునీటి కొరత లేకుండా ఏర్పాట్లు, హైమాస్క్ విద్యుత్ దీపాల ఏర్పాటు, మహిళలు, పురుషులు, దివ్యాంగులకు వేర్వేరుగా మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వే విభాగానికి చెందిన సీనియర్ సెక్షన్ ఇంజనీర్ బి.సోరేన్ శనివారం ఆయా పనులు పరిశీలించి పలు సూచనలు చేశారు. మార్చి కల్లా పనులు పూర్తి చేయాల్సి ఉందని సోరేన్ చెప్పారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

దావుపల్లితండా పరిశీలనలో డీఎంహెచ్‌వో రవి

వెల్దుర్తి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమవుతాయని డీఎంహెచ్‌వో రవి తెలిపారు. మండలంలోని శిరిగిరిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దావుపల్లితండా గ్రామాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్థులకు తెలిపారు. ఫ్రైడేను డ్రైడేగా పాటించాలన్నారు. మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. డయేరియా, కామెర్లు వంటి వ్యాధులు రాకుండా రోజూ కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి రవిరత్నాకర్, సూపర్‌వైజర్ శాంతకుమారి, నాగేశ్వరరావు, స్వామినాయక్, ప్రియాంకబాయి తదితరులు పాల్గొన్నారు.



పరిసరాల పరిశుభ్రతపై వివరిస్తున్న డీఎంహెచ్‌వో రవి



ఏరియా వైద్యశాలలో రోగులతో మాట్లాడుతున్న రాష్ట్ర హెల్త్ డైరెక్టరేట్ సెకండరీ విజిలెన్స్ అధికారి నాయక్

ఆస్పత్రిలోనే రక్త పరీక్షలు చేయాలి

ప్రైవేటు బ్యాంకుల నుంచి రక్తం తెప్పించవద్దు

వైద్యులతో వైద్య ఆరోగ్యశాఖ విజిలెన్స్ అధికారి నాయక్

సత్తెనపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రిలో చికిత్సకు వచ్చిన రోగులకు అవసరమైన రక్త పరీక్షలు బయటకు రాయవద్దని రాష్ట్ర హెల్త్ డైరెక్టరేట్ సెకండరీ విజిలెన్స్ అధికారి డాక్టర్ బీసీకే నాయక్ సత్తెనపల్లి ఏరియా వైద్యశాల ఆర్ఎంవో డాక్టర్ రాధాకృష్ణకు తెలిపారు. సత్తెనపల్లి ఏరియా వైద్యశాలను శనివారం బీసీకే నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అవసరమైన రక్తం, గర్భిణులకు అవసరమైన రక్తం ప్రైవేటు బ్లడ్‌బ్యాంకుల నుంచి తెచ్చుకోవాల్సి వస్తుందని రోగులు ఆయన ఎదుట వాపోయారు. ఆర్థికంగా నష్టపోతున్నట్లు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన నాయక్ రోగులకు బయట నుంచి తెచ్చిన రక్తం ఎక్కించవద్దని వైద్యులను ఆదేశించారు. నరసరావుపేట, గుంటూరు బ్లడ్‌బ్యాంక్‌ల నుంచి తెచ్చిన రక్తం మాత్రమే ఎక్కించాలని తెలిపారు. వైద్యశాల నుంచి బయటకు రక్త పరీక్షలు కూడా రాయకూడదని, ప్రైవేట్ ల్యాబ్‌లను ప్రోత్సహించవద్దని ఆదేశించారు. గర్భిణులకు అవసరమైన స్కానింగ్‌లు కూడా బయట చేయించకూడదన్నారు. అవసరమైతే ఆరోగ్యశ్రీ కింద స్కానింగ్‌లను బయట ఉచితంగా చేయించాలని తెలిపారు. వైద్యశాలకు వచ్చే రోగులు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా చూడాల్సిన బాధ్యత వైద్యులు, వైద్య సిబ్బందిపై ఉందన్నారు. వైద్యశాలలోని ల్యాబ్‌ను, మందులు ఇచ్చే గదులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. థైరాయిడ్ పరీక్షలు కూడా ఆస్పత్రిలో జరిగేలా చూడాలన్నారు. ఓపీ రిజిస్ట్రేషన్ గురించి రోగులతో మాట్లాడారు. మందుల స్లిప్‌లు కూడా రెండు రాయాలని డాక్టర్లకు సూచించారు. వివిధ వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. వసతులు ఎలా ఉన్నాయి?, ఆహార పదార్థాలు ఎలా ఉన్నాయి? మందులు సక్రమంగా ఇస్తున్నారా? సేవలు ఎలా ఉన్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో పారిశుధ్యం బాగుందని ఆయన అన్నారు. రేడియాలజిస్టు సమస్య ఉందని, అదనంగా పారిశుధ్య సిబ్బంది అవసరం ఉందని వైద్యులు ఆయన దృష్టికి తీసు కెళ్లారు. ఆస్పత్రిలో ఉన్న సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామ న్నారు. ఆయన వెంట నర్సింగ్ సూపరింటెండెంట్ రాధా, హెడ్‌నర్సులు బంగారు పాప, మాధవిదేవి తదితరులు ఉన్నారు.

పత్తి.. విలవిల

- ఉసురు తీస్తున్న వర్షాలు
- వీడని వర్షాలతో రైతులకు తీవ్రనష్టం



నీటిలో నానుతున్న పత్తి



వర్షాలకు తడిచి నల్లగా మారిన పత్తి కాయలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పత్తి సాగుకు ప్రకృతి సహకరించడం లేదు. అతివృష్టి లేదంటే అనావృష్టితో పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వరుసగా ఆరేళ్లుగా పత్తి సాగు కలిసిరాక రైతులు తీవ్రంగా నష్టాలను చవిచూస్తున్నారు. ఏ యేటికాఏడు మంచి దిగుబడులు వస్తాయి.. నష్టాల నుంచి గట్టెక్కవచ్చని సాగు చేపడుతున్న రైతుల ఆశ అడియాసగానే మారుతోంది. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది అయినా కలిసివస్తోందని ఆశించిన రైతులు పత్తి సాగుకు సిద్ధమయ్యారు. అయితే ఖరీఫ్ సీజన్ ఆరంభంలో వర్షాలు కురవక పత్తి సాగు ఆలస్యమైంది. దీంతో ఆగస్టులో విస్తృతంగా పత్తి సాగు చేపట్టారు. సాగు విస్తీర్ణం గత సీజన్ కంటే గణనీయంగా పెరిగింది. పల్నాడు జిల్లాలో 2,18,337 ఎకరాల్లో, బాపట్ల జిల్లాలో 4,575 ఎకరాల్లో, గుంటూరు జిల్లాలో 57,107 ఎకరాల్లో పత్తి సాగైంది. గత ఏడాది కంటే 56,582 ఎకరాల్లో పెరిగింది. అయితే విత్తనం విత్తిన దగ్గర నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పొలాల్లో నీరు నిలిచి పైరు ఉరకెత్తి దెబ్బ తింటోంది. నేల తడి ఆరకముందే వానలు కురుస్తున్నాయి. ఎండ కాయకుండా మబ్బులు కమ్ముకుంటున్నాయి. దీంతో పత్తి పూత రాలిపోతోంది. ఆకులు ఎర్రబారుతున్నాయి. కాయలు నల్లగా మారి రాలిపోతున్నాయి. పచ్చని ఆకులు, తెల్లని దూదితో కళ కళలాడాల్సిన పొలాలు వెలవెలబోతున్నాయి. పైరు ఎండిపోతుండటంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. వర్షాలతో పాటు వరదలు ముంచెత్తుతున్నాయి. కృష్ణానదికి వరద పోటెత్తుతుండటంతో నదీ పరివాహ ప్రాంతంలో, వాగు సమీపంలోని పత్తి పొలాలు ముంపునకు గురై పూర్తిగా పంట దెబ్బతిన్నది. అటు వరదలు.. ఇటు వర్షాలు పత్తి పంటకు తీవ్ర నష్టం కలిగించాయి.

పత్తి పీకేసి మొక్కజొన్న..

చేతి కందాల్సిన పంట వర్షార్పణం అవుతుండటంతో రైతులు కన్నీటి పర్యం తమవుతున్నారు. పత్తి సాగుకు పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చే పరిస్థితి లేదు. దీంతో ఉరకెత్తి ఎండి పోతుండటంతో పత్తి మొక్కలు పీకేసి మొక్కజొన్న సాగుకు రైతులు సమాయత్తమ వుతున్నారు.

ధీమా ఇవ్వని బీమా

పత్తి పంటను వాతావరణ ఆధారిత బీమా పథకంలో కేంద్ర ప్రభుత్వం చేర్చింది. పేరుకే ఈ బీమా ఉందే తప్ప నష్టపోతున్న రైతులను ఆదుకుంటున్న దాఖలాలు లేవు. పత్తి సాగు చేసిన రైతుల్లో 25 నుంచి 30 శాతం మంది రైతులు వాతావరణ ఆధారిత బీమా ప్రీమియం చెల్లించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల పంటకు నష్టం జరిగినప్పుడు సాగుదారులకు ఆర్థిక రక్షణ కల్పించాలి. ఈ ఏడాది సాధారణ వర్షపాతం కన్నా రెండు నుంచి మూడు రెట్ల అధిక వర్షపాతం నమోదైనట్లు వాతావరణశాఖ గణాంకాలు చెబుతున్నాయి. దీంతో పత్తి పంటకు వాతావరణ బీమా పథకం కింద నష్టపరిహారం చెల్లించాలి. అయితే గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో వాతావరణ ఆధారిత బీమా పథకం లబ్ధి సాగుదారులకు అందడంలేదు.

తరచూ నేరాలకు పాల్పడితే రౌడీషీట్లు

- ప్రజలకు సత్వర, నాణ్యమైన సేవలందించాలి
- నేర సమీక్షలో అధికారులను ఆదేశించిన ఎస్పీ కృష్ణారావు



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కృష్ణారావు

నరసరావుపేట లీగల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): తరచూ నేరాలకు పాల్పడే వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేయాలని అధికారులను ఎస్పీ కృష్ణారావు ఆదేశించారు. జిల్లాపోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం నేర సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు సత్వర, నాణ్యమైన సేవలందించడంపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలన్నారు. పోలీస్‌స్టేషన్ రిసెప్షన్ వద్ద నైపుణ్యం కలిగిన, మర్యాదపూర్వకంగా వ్యవహరించే సిబ్బందిని నియమించాలన్నారు. ప్రజల ఫిర్యాదులను బాధ్యతతో పరిష్కరించాలన్నారు. డయల్ 100, 112, శక్తి కాల్స్ అందిన వెంటనే స్పందించి, ఘటన స్థలానికి చేరుకుని పరిష్కారం చూపించాలన్నారు. మహిళా పోలీసుల సహకారంతో శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. చట్టపరమైన నిబంధనలు పాటించకుండా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రిళ్లు అనుమానాస్పదంగా తిరిగే వారిని అదుపులోకి తీసుకుని సాంకేతిక పరికరాల సహాయంతో వారి వివరాలు పరిశీలించాలన్నారు. రౌడీషీటర్లపై నిఘా ఉంచాలన్నారు. డ్రంకెన్‌డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్‌పై ప్రతిరోజూ తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రోన్ గస్తీ చేపట్టి అసాంఘిక కార్యకలాపాలను నిరోధించాలన్నారు. సాంకేతిక పరికరాలను వినియోగించి పరారీలో ఉన్న నేరస్తులు, తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీ గుర్తించాలని తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు అధికారులు పల్లెనిద్ర, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దీపావళి బాణసంచా దుకాణాలకు సంబంధించి స్టాక్, లైసెన్సులను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంతోష్, లక్ష్మీపతి,డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

క్రోసూరులో నీటి పరీక్షా కేంద్రం

- ఏడు మండలాలకు చెందిన మంచి నీటి పరీక్షలు
- నెలకు మూడు వందల నమూనాల పరీక్షలకు సిద్ధం

క్రోసూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): క్రోసూరు మండలంలో మంచి నీటి పరీక్షా కేంద్రం అందుబాటులోకి వచ్చింది. ఇటీవల ప్రభుత్వం స్టాప్ డయేరియా కార్యక్రమం ద్వారా గ్రామాల్లో తాగునీటి పరీక్షలు ప్రారంభించారు. పల్లెల్లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టారు. ప్రజలు తాము వినియోగించే నీటిలో నాణ్యతను పరీక్షించుకునేందుకు వీలుగా క్రోసూరులో నీటి పరీక్షా కేంద్రాన్ని అధికారులు ఇటీవల ప్రారంభించారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని ఐదు మండలాలతో పాటు సత్తెనపల్లి, ముప్పాళ్ల మండలాలకు చెందిన ప్రజలు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రంలో నెలకు మూడు వందల నీటి నమూనాలు పరీక్షించే విధంగా ఏర్పాట్లు చేశారు. పంచాయతీ కార్య దర్శులు, సచివాలయ ఉద్యోగుల ద్వారా అధికారులు కొన్ని గ్రామాల్లో నమూనాలు సేకరిస్తున్నారు. వీరు పరీక్షించిన నీటి నాణ్యత సరైనదో కాదో, అది సురక్షితమో కాదో తెలియజేస్తున్నారు. ఆ ఫలితాలను ఆధారంగా గ్రామీణులను అప్రమత్తం చేసే కార్యక్రమం చేపట్టారు.



క్రోసూరులో ప్రారంభించిన నీటి పరీక్షా కేంద్రం

అధిక శాతం ఫ్లోరైడ్..

లీటరు నీటిలో 1.50 మిల్లీ గ్రాములు మించి ఫ్లోరైడ్ ఉంటే అవి తాగేందుకు సురక్షితం కాదని అధికారులు తెలిపారు. క్రోసూరు మండలంలోని విప్పర్ల, 88 తాళ్ళూరు, అందుకూరు, బాలెమర్రు, పారుపల్లి, పీసపాడు, ఉయ్యందన, అచ్చంపేట మండలంలోని చిగురుపాడు, ఖాజీపాలెం, పెదపాలెం, కొండూరు, నిండుజర్ల, వేల్పూరు, అమరావతి మండలంలోని అత్తలూరు, పెదకూరపాడు మండలంలోని అన్ని గ్రామాల్లోను తాగునీటి వనరుల్లో అధిక శాతం ఫ్లోరైడ్ ఉన్నట్లు గుర్తించామని మైక్రో బయాలజిస్టులు పుల్లారావు, ప్రసాద్ తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పరీక్షా కేంద్రాలను, నమూనాల సేకరణను పర్యవేక్షిస్తున్నారు.

పాఠశాలల పరిరక్షణే యూటీఎఫ్ లక్ష్యం

● రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమమే యూటీఎఫ్ లక్ష్యం అని రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నరసరావుపేటలో పల్నాడు జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన అన్ని బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. పెండింగ్‌లోని నాలుగు డీఏల్లో రెండు విడుదల చేయాలని, 30 శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. పీఆర్‌సీ కమిషన్ నియమించాలని, మోమో 57 అమలు చేస్తూ, 2003 డీఎస్సీ అభ్యర్థులకు సీపీఎస్ రద్దు చేయాలన్నారు. యూటీఎఫ్ పతాకాన్ని జీ విజయ పార్థసారథి, ఎ.నాగేశ్వరరావు ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మోహన రావు నివేదికను ప్రవేశపెట్టారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టీఎస్ఎన్ మల్లేశ్వరరావు, ఎస్కే కాసిం పీరా, జెవీడీ నాయక్, ఎ.భాగేశ్వరి దేవి, ఎం.రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం




బొద్దుకూరి చిట్టిబాబు (ఫైల్‌ఫొటో)

బాపట్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టటంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన బాపట్ల పట్టణంలోని బైపాస్ రోడ్డులో జరిగింది. పట్టణ సీఐ ఆర్.రాంబాబు తెలిపిన వివరాలు ప్రకారం.. కర్లపాలెం మండలం బొద్దుకూరివారిపాలేనికి చెందిన బొద్దుకూరి చిట్టిబాబు (45) శనివారం తెల్లవారుజామున సైకిల్‌పై బాపట్ల మండలం చింతావారిపాలెంలో అమ్మమ్మ ఇంటికి వస్తున్నాడు. మచ్చావారిపాలెం బ్రిడ్జి సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో చిట్టిబాబు తలకు తీవ్రగాయమై మృతి చెందాడు. పట్టణ ఎస్సై విజయ్‌కుమార్ మృతదేహాన్ని పరిశీలించి.. పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. పేదకుటుంబంలో జన్మించి ఎంటెక్ చదువుకొని అమెరికా వెళ్లిన తమ కుమారుడు అనారోగ్యంతో వచ్చి ఈ విధంగా దుర్మరణం చెందడంతో బోరున విలపిస్తున్నారు. తండ్రి ప్రభాకరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు 87,150 క్యూసెక్కులు

తాడేపల్లి టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణా నది వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన పులిచింతల ప్రాజెక్టుతో



ప్రకాశం బ్యారేజి దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు

పాటు బ్యారేజి ఎగువన ఉన్న మున్నేరు, వెలగలేరు, కీసర తదితర ప్రధాన వాగుల నుంచి 1,03,901 క్యూసెక్కుల వరద నీరు శనివారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్టు ఇరిగేషన్ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా దిగువకు 87,150 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టా కాలువకు 9,544, పశ్చిమ డెల్టాకు 7,026 , గుంటూరు చానల్‌కు 181 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

0.9846ఎంయూల విద్యుత్ ఉత్పత్తి

రెంటచింతల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):సత్రశాలలోని నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్ట్‌కు చెందిన 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 4 గేట్లను 3 మీటర్ల మేర ఎత్తి 74,232, విద్యుత్ ఉత్పత్తి అనంతరం టెయిల్ రేస్ చానల్ ద్వారా 8,396 మొత్తంగా 82,628 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నారు. ఎగువన సాగర్ ప్రాజెక్ట్ నుంచి 1,00,729 క్యూసెక్కుల నీరు వస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల వరకు 0.9846 ఎం.యూల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 75.50 (పూర్తిస్థాయి) మీటర్ల మేర నీరుండగా ఈ నీరు 7.080 టీఎంసీలకు సమానం.



నిండుగా టెయిల్ పాండ్ ప్రాజెక్టు రిజర్వాయర్

సవాళ్లను స్థితప్రజ్ఞతతో ఎదుర్కోవాలి

● బాలికా దినోత్సవ సభలో వక్తలు



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ సరిత, చిత్రంలో ఎమ్మెల్యే మాధవి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ, భాష్యం రామకృష్ణ, భాష్యం పేరమ్మ

గుంటూరు(విద్య),అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాలును స్థిత ప్రజ్ఞతతో ఎదుర్కొన్నప్పుడే ఆనందకరమైన జీవితం సొంత మవుతుందని కమిషనరేట్ డీసీపీ సరిత అన్నారు. భాష్యం విద్యా సంస్థల ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని భాష్యం సమత మమత క్యాంపస్‌లో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. యువత జీవితంలో లక్ష్యం ఏమిటో గుర్తించాలని.. దీనిపై స్పష్టత రావాలన్నారు. నేటి ప్రపంచంలో మహిళలపై సోషల్ మీడియాలో జరుగుతున్న అకృత్యాలు, నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ జీవితానికి హాని కలిగించే సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ.. క్రమశిక్షణతో లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ప్రసంగిస్తూ మహిళకు గౌరవం ఇంటి నుంచే మొదలవ్వాలని, అప్పుడే వివక్ష సమాజం నుంచి దూరమవుతుందన్నారు. సి.ఎస్.బి ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ బాలలత మాట్లాడుతూ ఈ లోకంలో మహిళా శక్తి ఎంతో అద్భుతమైనదన్నారు. ఈ కార్యక్రమంలో పేరమ్మ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు భాష్యం పేరమ్మ, భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంత రావు, డైరెక్టర్ సాకేత్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలి

● బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్



బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్‌ను సన్మానిస్తున్న సమాఖ్య సభ్యులు, ఎమ్మెల్సీ ఆలపాటి, ఎమ్మెల్యే ఆనందబాబు

తెనాలి అర్బన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలని, సమాజానికి దిక్సూచి కావాలని బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ కోరారు. రామలింగేశ్వరపేటలోని కల్యాణ మండపంలో వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య కార్యాలయంలో శనివారం ఆయనకు అభినందన సభ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని, రాష్ట్రంలో పేద బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. అర్చక సంక్షేమానికి కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ. సమాజంలో బ్రాహ్మణుల పాత్ర ప్రముఖమైనదన్నారు. వారికి తగిన గౌరవాన్ని, గుర్తింపును కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో టిడ్కో ఇళ్లను నిర్మించి ఇవ్వడమే కాకుండా పెన్షన్లు పంపిణీ చేసిన అంశాన్ని గుర్తు చేశారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించిందని, గత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని మరిచిందన్నారు. ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు అర్చకుల సంక్షేమానికి కూడా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఆనంద్ సూర్య, సూర్యనారాయణ, సుబ్రహ్మణ్యం, గంగాధర్, వేణుగోపాల్, శివకుమార్, అనిల్ పాల్గొన్నారు.

ఆవు కడుపులో 54.7 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలు



ఆవు కడుపులో 54.7 కిలోల ప్లాస్టిక్ కవర్లు వెలికి తీసిన పశు వైద్యుడు యశ్వంత్

కొల్లూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : ఆవు కడుపులో భారీగా ప్లాస్టిక్ వ్యర్థాలు బయటపడ్డాయి. శనివారం కొల్లూరు పశు వైద్యశాల డాక్టర్ యశ్వంత్ వివరాల ప్రకారం.. గౌడపాలేనికి చెందిన మార్గాన బాలాజీ నెల క్రితం రేపల్లె నుంచి ఆవు, దూడను కొనుగోలు చేశారు. రెండు నెలల క్రితం ఈనిన ఆవు ఆహారం తీసుకోకపోవడంతో వైద్యులకు చూపించారు. ఆవును పరీక్షించిన వైద్యులు కడుపులో నుంచి 54.7 కిలోల ప్లాస్టిక్ కవర్లు ఉండటం గుర్తించి, తొలగించారు. ప్రస్తుతం ఆవు ఆరోగ్య పరిస్థితి మెరుగుగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

విజ్ఞాన్ వర్సిటీలో 5జీ ల్యాబ్ ప్రారంభం



ల్యాబ్ ప్రారంభిస్తున్న బీఎస్ఎన్ఎల్ జీఎం శేషాచలం, డాక్టర్ లావు రత్తయ్య

గుంటూరు(విద్య), అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం వడ్లమూడి వద్ద ఉన్న విజ్ఞాన్ యూనివర్సిటీలో భారత ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డీవోటీ) ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన 5జీ ల్యాబ్ గ్లోబల్ డిజిటల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ ల్యాబ్‌ను బీఎస్ఎన్ఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎ.రాబర్ట్ జె. రవి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5జీ ల్యాబ్ ద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు 5జీ సాంకేతికతలలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడమే కాకుండా, విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, స్మార్ట్ సిటీస్, లాజిస్టిక్స్, ఈ గవర్నెన్స్ వంటి కీలక రంగాలలో నవీన ఆవిష్కరణలు,అనువర్తనాలను అభివృద్ధి చేసే దిశగా ప్రోత్సహించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ ఏపీ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం. శేషాచలం, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పాల్గొన్నారు.

నాందేడ్ - అనకాపల్లి ప్రత్యేక రైళ్లు

గుంటూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా నాందేడ్, అనకాపల్లి ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు సీనియర్ డీసీఎం ప్రదీప్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నంబరు 07037 నాందేడ్ - అనకాపల్లి రైలు ఈ నెల 14 నుంచి నవంబరు 25 వరకు మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు బయలుదేరి నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు(అర్ధరాత్రి 12.35) మీదగా మరుసటి రోజు ఉదయం 10.15కి అనకాపల్లి చేరుకొంటుంది. 07038 అనకాపల్లి - నాందేడ్ రైలు ఈ నెల 15 నుంచి నవంబరు 26 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 1.15కి బయలుదేరి రాత్రి 8.55కి గుంటూరుకు చేరుతుంది. ఆ తర్వాత సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి మీదగా మరుసటి రోజు ఉదయం 10 గంటలకు నాందేడ్ చేరుకొంటుందన్నారు.

మళ్లీ.. రైతుబంధు

(5వ పేజీ తరువాయి)

అందించింది. ఈ పథకం వల్ల రైతులు మార్కెట్‌లో ఆశించిన ధర వచ్చే వరకు ఉత్పత్తులను నిల్వ చేసుకునేవారు. మొత్తం విలువలో 75 శాతం మేర వడ్డీలేని రుణం అందేది కాబట్టి ఆ మొత్తాలతో అప్పులు సైతం తీర్చుకునే వారు. ఈ పథకం రైతులకు భారీ ప్రయోజనం చేకూర్చింది. వ్యాపారుల సిండికేట్ మాయాజాలానికి కూడా రైతుబంధు పథకం కొంత మేర అడ్డుకట్ట వేయగలగింది. దీంతో గిట్టుబాటు ధరకే దిగుబడులను అమ్ముకుని రైతులు స్వల్ప లాభాలను అయినా గడించేవారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు పథకానికి గ్రహణం పట్టించింది. పైగా మార్కెట్ యార్డు గోదాములను ప్రైవేటు వ్యక్తులకు లీజుకిచ్చింది. రైతుబంధు పథకాన్ని కొనసాగించాలని రైతులతో పాటు రైతు సంఘాల నాయకులు కోరినా వైసీపీ పాలకులు పట్టించుకోలేదు. నిల్వ చేసు కున్న దిగుబడులపై రుణ సదుపాయాన్ని రూ.లక్ష నుంచి 2 లక్షల వరకు పెంచుతామని వైసీపీ ప్రభు త్వంలో చేసిన ప్రకటనలు అమలుకు నోచు కోలేదు. పైగా పథకాన్నే పూర్తిస్థాయిలో పడకేయించారు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని తిరిగి ప్రారంభించాలని ఇటీవల నిర్ణయం తీసుకుంది. పథకం అమలుపై మార్కెటింగ్ శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలను కూడా జారీ చేసింది. ఖరీఫ్ దిగుబడుల నాటి నుంచే రైతుబంధు పథకాన్ని రైతులకు అందుబాటులో తెచ్చేలా కసరత్తు చేస్తున్నారు. రైతుబంధు పథకాన్ని పునరుద్ధరించిన ప్రభుత్వం ఈ ఏడాది ఖరీఫ్ దిగుబడుల వేళ నిల్వలపై ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు రూ.60 కోట్లు రుణాలను ఇవ్వాలనేది లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.15 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	123, 132, 142
చికెన్ విత్ స్కిన్(కిలో)	230.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	240.00

ఆంధ్రజ్యోతి ANDHRAJYOTHY సండే క్లాసిఫైడ్స్ SUNDAY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➾ గుంటూరులోని కోటక్ మహీంద్రా బ్యాంక్ అనుబంధ సంస్థలో 10th, 50 సం॥పై వయస్సు & డిగ్రీ పూర్తి చేసిన గర్ల్స్ 23 or 28 వయస్సు గల టెలికాలర్స్ కావలెను. సంప్ర॥ 9989909698. AJG-249280

➾ Wanted Office Administrator. Need to Handle office administration and documentation work, Basic bookkeeping and records, Attend customer calls, Data entry and computer - based tasks. Experience Min 2 Years. Con: 8309111286. SJAA-256

➾ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు Academic Principal గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము : 25000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు : డిగ్రీ నుండి పి.జి వరకు, వయస్సు : 30 నుండి 40 సంవత్సరాలు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 91541 52896 SPA-6205

➾ HDFC లైఫ్ కంపెనీ కొరకు Part time / full time అడ్వైజర్స్ కావలెను. శాలరీ + కమీషన్ + ఇన్సెంటివ్స్ + Foreing టూర్స్ & Promotions. Age no bar సంప్రదించండి : 9985666606 AJG-249276

➾ పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నందు అపార్ట్మెంట్స్‌లో ఫ్లాట్ మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ కావలెను. సంప్రదించండి : 89774 94977, 9885198678. AJG-249275

➾ దాచేపల్లి దగ్గర పనిచేయుటకు అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 20,000/-. రూమ్ ఫ్రీ, భోజనం తక్కువ రేటు. సంప్రదించండి : 8464835928, 7396838129 AJG-239126

➾ పార్ట్‌టైమ్, ఫుల్‌టైమ్ జాబ్ చేయండి. ఆర్థికంగా ఎదగండి. రిటైర్డ్, రియల్ ఎస్టేట్, టీచర్స్ గృహిణులు, మార్కెటింగ్‌కు అవకాశం. Q:10th /ఇంటర్/డిగ్రీ ✆ 70134 81406 AJB-282

వరుడు కావలెను

➾ వైశ్య (కన్యక్షేత్ర) / 30 / M.Tech / Govt ఉద్యోగి / 5'5 / అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. అన్ని కులాల వారి పెళ్లి సంబంధాల కొరకు సంప్ర॥ శేట రమినాయుడు (టీచర్) వధువర్షిణి మ్యారేజస్, సెల్ 9392192193 AJO-241164

FUNCTION HALL

➾ శుభవార్త: తాడేపల్లి, నులకపేట సెంటర్‌లో ఉన్న SSSV AC ఫంక్షన్‌హాల్ 100 కార్ల పార్కింగ్, 2 రోడ్స్ సౌకర్యంతో 5700 గజాల స్థలంలో అందరికి అనుకూలంగా ఉంది. ఫంక్షన్ చేసుకునేవారు, ఈవెంట్స్ నిర్వహించేవారు సంప్ర:94935 02289, 99499 11302 AJB-456

అమ్మకము

➾ గుంటూరు, GT రోడ్డులో బాగా రన్నింగ్‌లో ఉన్న పేరొందిన ఫ్రాంచైజ్ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు. Contact : 76709 89630. AJG-249239

➾ కోటి గ్రానైట్స్ - క్లియరెన్స్ సేల్ ! బల్క్ స్టాక్ క్లియరెన్స్ కారణంగా గ్రానైట్ స్లాబులపై ప్రత్యేక రాయితీలు ! సాయిబాబా రోడ్, కొరిటెపాడు, గుంటూరు. సంప్ర॥ 94402 49796 AJG-248981

రియల్ ఎస్టేట్

➾ గుంటూరు సిటీలో NH-16 కి దగ్గరలో 1000 Sft 2BHK కొత్త ఫ్లాట్ 22 లక్షలు & కంతేరు CRDA గజం 23 వేలు & లాం, జొన్నలగడ్డ CRDA గజం 20 వేలు అన్ని స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర॥ 8341839704. AJG-248867

➾ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. Ph: 73823 96677. SAAA-956

దసరా స్పెషల్ ఆఫర్
సత్తెనపల్లి మున్సిపల్ లిమిట్స్‌లో గేటెడ్ కమ్యూనిటీ ఏరియాలో
మంచి వాస్తుతో, క్వాలిటీ కన్‌స్ట్రక్షన్‌తో 2 & 3 బెడ్ రూమ్ ఫ్లాట్స్
◆ ఫుల్ ఫినిష్ ◆ రెడీ టు ఆక్యుపై
◆ బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు
చదరపు అడుగు కేవలం ₹.2,500/- మాత్రమే
NAVAYUGA
✆97016 89312

➾ 42 లక్షలకే బ్రాడీపేట 2/21లో 65 గజాల G+1 ఇల్లు, కోబాల్‌పేటలో 320 గజాల దాబా, అమరావతి రోడ్డులో ఠాగూర్ రైస్ మిల్ వెనుక 280 గజాల స్థలం అమ్మకం. ✆ 93810 60509 AJB-235836

పొలం అమ్మకము

➾ గుంటూరు - సత్తెనపల్లి 4 లైన్ హైవే కంటెపూడి గ్రామం నలంద ఇంజనీరింగ్ కళాశాల పక్కన 2 ఎకరాల పొలం అమ్మబడును. సంప్ర॥ 9866888668 AJG-249278

వ్యవసాయ భూమి అమ్మకం

➾ బాపట్ల జిల్లా మేదరమెట్ల దగ్గర, దైవాల రావూరు గ్రామంలో 7 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. సంప్ర: 9032582481 / 9908862323 AJH-003432

PLOT FOR SALE

➾ అమరావతి రోడ్డు అనుకొని, CRDA అప్రూవల్ వెంచర్, నరుకులపాడులో, W/F స్థలం అమ్మకం, 40.అ.రోడ్డు, 36X59.5=238, గజం 18వేలు, సంప్ర॥ 9030807472. AAA-10154

➾ గుంటూరు, సిటీకి అనుకొని ఉన్న పేరేచర్ల NRI కాలేజీ ప్రక్కన ORR కి మధ్యలో AP CRDA ప్లాట్లు బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర॥ 9959127008 AJG-249279

ఇల్లు అమ్మకము

➾ తెనాలి ఐతానగర్ ఈటీ కాలనీ మెయిన్ రోడ్, 107 Sft. నార్త్ ఫేసింగ్ గల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి సెల్ : 9059947294 AJG-249090

FLAT FOR SALE

➾ గుంటూరు అరండల్‌పేట 9/1 లైన్‌లో 650 చ॥అ॥ డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్ తూర్పు ఫేసింగ్ ఫస్ట్‌ఫ్లోర్‌లో ఆఫీసులకు అనువైనది అమ్మబడును. సంప్ర॥ Ph: 94407 91081 AJG-249353

➾ KL యూనివర్సిటీ దగ్గర, ఆరాధ్య ఆవాస్‌లో 502 & 505, 2 బెడ్ రూమ్స్ ఫ్లాట్స్ SBI వేలం ద్వారా అమ్మకం, రిజర్వ్ ధర : 23 లక్షలు. సంప్ర॥ 96030 61724. AAA-10143

అద్దెకు

➾ గుంటూరు శ్రీనగర్ 7/2లోని సెకండ్ ఫ్లోర్ సింగిల్ బెడ్ రూమ్ విత్ అటాచ్డ్ బాత్రూం కిచెన్ అన్ని వసతులతో అద్దెకు కలదు. ఎంప్లాయిస్‌కి మాత్రమే. సంప్ర॥ 9490845713. AJG-248888

➾ గుంటూరు - గోరంట్ల లోని 8వ లైన్, లక్ష్మీ నగర్ (Next Zen school దగ్గర) నివాస గృహము కుటుంబమునకు అద్దెకు కలదు. సంప్ర॥ 93464 46079 AJG-249277

కమర్షియల్

➾ 3BHK ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీసులకు / రెసిడెన్షియల్‌గా అద్దెకు కలదు. కార్ పార్కింగ్ సౌకర్యం, బండ్లమూడి కాంప్లెక్స్, అమరావతి రోడ్డు, గుంటూరు. సంప్ర॥ 9490217918, 86398 44228. AAA-10144

DWARAJA RESIDENCY
FLAT FOR SALE
3BHK FULL FINISHED LUXURY FLATS
5 FLOORS 5 FLATS
1. Daikin A.C for All Rooms & Hall
2. Kitchen Chimney
3. Geysers
4. Total Luxury Cupboards
5. Bathroom Fancy tiles
Contact : 99890 11821 98483 53278
DWARAKA NAGAR, MAINRAOD 4TH LINE, NAGARALU, GUNTUR.

సర్వీసెస్

డెంటల్

➾ బృందావన్ డెంటల్ కేర్ లక్ష్మీపురం నుండి రాజేంద్రనగర్ 1వ లైన్, గొట్టిపాటి కళ్యాణ మండపం ఎదురుగా శ్రీ కృష్ణ రెసిడెన్సీ #103 కు మార్చబడినది. కావున గమనించగలరు. సెల్ : 9985113333. AJG-248829

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

బోర్ వెల్స్

➾ విజయ బోర్ వెల్స్ : 4-1/2, 6-1/2; 7' & 8' అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887. AAA-10313

లీకేజీ సమస్యలా?

➾ బాత్ రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, స్లాబ్ లీక్, స్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజీపైనైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892 AJG-248896

బిల్డింగ్ డిమాలిష్

పాత బిల్డింగ్ పగులకొట్టబడును

➾ పాత పెంకుటిల్లు, పాత రేకుల షెడ్లు, పాత కలప కొనబడును. పాత దర్వాజాలు, పాత కిటికీలు కొనబడును. పాత సిమెంట్ రేకులు, ఐరన్ రేకులు కొనబడును. గుంటూరు. సంప్ర॥9885016500, 9505121245 AJG-248868

పోయినవి

స్థలం డాక్యుమెంట్స్ పోయినవి

➾ దాసరి ప్రమీలా రాణి అలియాస్ సింగంశెట్టి ప్రమీలా రాణి W/o. దాసరి సురేష్, నాజరుపేట, వంకమామిడి వారి వీధి, తెనాలి, గుంటూరు జిల్లా. నాకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబరు : 1168/1998 (SRO- ఇబ్రహింపట్నం) గుంటూరు బస్టాండ్ నుండి గోరంట్లకు ఆటోలో వెళ్ళుతున్నప్పుడు నా యొక్క ఒరిజినల్ స్థలం డాక్యుమెంట్ ది. 7-10-2025న పోయినది. కావున ఎవరికైనా దొరికినచో ఈ నంబర్లకు తెలియజేయగలరు. 9603251799, 9849596950. AJG-249089

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో
అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!
ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు
ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	91103 23914
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	97048 67908
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

VBIT SCHOOL
Door.No.:12-9-7/6, Rickshaw Center, PRAKASH NAGAR, NARASARAOPET, Palnadu Dt., A.P.
✆ 9000979009 ✆ 9985882555
vbitnrt@gmail.com
www.vbitsc.in

WALKIN INTERVIEW At Prakash Nagar Campus
From: 08th to 14th OCT 2025
Time: 9:00 am. to 5:00 pm.

JOIN THE LEADING INSTITUTION WITH A LEGACY OF MORE THAN 12 YEARS IN THE FIELD OF EDUCATION INVITES COMMITTED, PASSIONATE EDUCATORS TO BUILD A LONG TERM CAREER WITH THE INSTITUTION FOR REWARDING PERFORMANCE.

To Work at any of our Branches and also Newly Launching Branches
New Branches : RAMIREDDYPET, NARASARAOPET KOTHAPET, VINUKONDA

S.No.	Name of the Post	Subjects & Qualifications	CTC (in Lakh) per Annum
1	CBSE / STATE HIGH SCHOOL TEACHERS To Teach Classes 6th to 10th	Mathematics, Physics & Chemistry (PG & B.Ed. / B.Tech. / M.Tech)	₹3 LPA to ₹5 LPA
2	CBSE / STATE HIGH SCHOOL TEACHERS To Teach Classes 6th to 10th	Telugu, Hindi, English, Maths, P.S., N.S. & Social (B.Ed /B.Tech. / M.Tech. /P.G.)	₹1.5 LPA to ₹3.5 LPA
3	PRIMARY SCHOOL TEACHERS To Teach Classes 1st to 5th	Telugu, Hindi, English, Maths, Science, Social (B.Ed or D.Ed / B.Tech. / P.G.)	₹1.2 LPA to ₹2 LPA
4	PRE-PRIMARY SCHOOL TEACHERS To Teach Classes Nursery to UKG	Telugu, Hindi, English, Maths, E.V.S. (D.Ed or B.Ed / B.Tech. / P.G.)	₹1.0 LPA to ₹1.5 LPA
5	NON TEACHING STAFF PET, Wardens, Floor Incharges, Accountants, computer operators	D.P.Ed / B.P.Ed / M.P.Ed / Any Graduation (2 Years Experience)	₹80 K to ₹1.2 LPA

*** RIGHT PLACE FOR BRIGHT CARRIER ***

ADMISSION NOTIFICATION
EAPCET - CAT-A SPOT ADMISSIONS - 2025

Qualified candidates may attend on 14-10-2025 for admission into **Category-A, Spot** admissions in our institution.

Vacant seats in EAPCET-2025 counselling arising out of non-reporting of the students are to be filled by the college. Interested candidates may attend for **Spot admissions** with all original certificates on 14.10.2025. Admissions as per the guidelines issued by the APSCHE.

For course details visit **www.nrtec.in**

NARASARAOPETA ENGINEERING COLLEGE (AUTONOMOUS)
(Approved by AICTE & Permanently Affilated to JNTUK, Kakinada)
Accredited by NBA (Tier-1) & NAAC with 'A+' Grade, NIRF Ranking 2024 (201-300 Band)
NARASARAOPET, PALNADU (DIST): 522601 TEL: 9154686203, 9154686204, www.nrtec.in

PRINCIPAL

MUNICIPAL CORPORATION:: GUNTUR
Roc.No.500937/2025/HD/GMC Date: 7.10.2025

REQUEST FOR PROPOSAL (RFP) POSTPONED

Guntur Municipal Corporation is inviting proposals from registered and active Self-Help Groups (SHFs) for engagement in Garbage Collection from Commercial Establishments on Revenue Sharing basis for 5-Zones.

The interested SHGs, who is having financial capability and technical competency to perform this assignment may be offered their bid details and the Request for Propcsal Documents may be collected from the office of Guntur Municipal Corporation by paying Rs.5,000/- for each zone which is Non-refundable in the form of DD drawn in favour of the Commissioner, Municipal Corporation at any Nationalized Bank payable at Guntur.

S.No.	Description	Date & Time
1	RFP issue End Date & Time	2:00 PM-17.10.2025
2	RFP document Receiving closing Date & Time	4:00 PM-18.10.2025
3	Opening of Technical Bids Date & Time	5:00 PM-18.10.2025

Any Other details contact O/o. SE, Guntur Municipal Corporation in Working hours.

Contact Mobile No.9849908395; se.gunturcorp@gmail.com

Sd/- **Commissioner,** Municipal Corporation, Guntur.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రః 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867

14న విద్యుత్ వినియోగదారుల అదాలత్

మాచర్ల రూరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని విద్యుత్‌శాఖ కార్యాయలంలో ఈనెల 14వ తేదీన విద్యుత్ వినియోగదారుల అదాలత్, అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఆపరేషన్ డివిజన్ ఈఈ సింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి విజయవాడకు చెందిన సీజీఆర్ఎఫ్, ఫార్మర్ డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి ఎస్ విక్టర్ ఇమ్మానియేలు హాజరవుతారన్నారు. విద్యుత్ వినియోగదారులు ఏవైనా సమస్యలుంటే ఈ కార్యక్రమానికి హాజరై పరిష్కరించుకోవాలన్నారు.

పశువైద్యాధికారిని నియమించాలి

● టీడీపీ నేతల డిమాండ్

రెంటచింతల, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): అనేక గ్రామాల్లోని పశువులకు వైద్యం అందించే రెంటచింతలకు పర్మినెంట్ పశువైద్యాధికారిని నియమించాలని మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డి కోరారు. శనివారం టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జూన్ 16న పశువైద్యాధికారిని బషీర్‌ను క్రోసూరుకు బదిలీ చేశారని అప్పటి నుంచి పోస్టు ఖాళీగా ఉండటం వల్ల పశుపోషకులు వైద్యపరంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇన్‌చార్జి డాక్టర్ని నియమించడం వల్ల ఎవరికి న్యాయం చేసే అవకాశం ఉండదన్నారు. రేగులమాన్యంలో కల్వర్టులో పడిపోయిన చూడి గేదెను పైకి తీయటానికి జేసీబీ ఉపయోగించాల్సి ఉందని దానికి వైద్యం అందే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం స్పందించాలన్నారు.

అయ్యప్ప మాలధారులకు నిత్యాన్నదానం ప్రారంభం

క్రోసూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దొడ్లేరులో నిర్మాణంలో విఘ్నేశ్వర, దత్తాత్రేయ సమేత షిరిడీ సాయిబాబా దేవాలయంలో శనివారం నుంచి మాలధారులకు నిత్యాన్నదానాన్ని ప్రారంభించారు. దక్షిణామూర్తి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ అన్నదానాన్ని 41 రోజుల పాటు చేపట్టినట్టు తెలిపారు. దొడ్లేరు వారికే కాక చుట్టు పక్కల గ్రామాల ప్రాంతాల నుంచి ఎంత మంది వచ్చినా అన్నదానం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు విశ్వసాయి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

300 మందికి అన్నప్రసాదం పంపిణీ

కారంపూడి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కారంపూడి పట్టణంలోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీవాసవీ సేవ అన్నప్రసాద కమిటి ఆధ్వర్యాన శనివారం 300 మంది పేదలకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. చింతపల్లికి చెందిన డి.సుభాని, వినుకొండకు చెందిన యక్కల ప్రకాష్‌రావు, నాగలక్ష్మి దంపతులు, వీరాంజనేయచారి, కజ్జం ప్రసాద్‌లు సహకారం అందించారు. కార్యక్రమంలో కమిటీ వ్యవస్థాపకుడు భవిరిశెట్టి రామారావు, చిన్ని లక్ష్మి, మద్దు హైమావతి, బొగ్గారపు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆర్ఎస్ఎస్ సమావేశం

కారంపూడి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కారంపూడిలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం వద్ద ఆదివారం ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందేళ్ల పూర్తయిన సందర్భంగా సమావేశం నిర్వహించనున్నట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి హనుమంతురావు తెలిపారు. ఈ సమావేశానికి ఆర్ఎస్ఎస్ ప్రముఖులు హాజరవుతారని, ప్రజలు సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఏపీఎన్జీవో ఎన్నికల షెడ్యూల్ విడుదల

మాచర్ల రూరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఏపీఎన్జీవో అసోసియేషన్ మాచర్ల తాలుకు యూనిట్ ఎన్నికల అధికారి రామయ్య శనివారం ఏపీఎన్జీవో ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏపీఎన్జీవో సెక్రటరీ టి నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ మురళీధర్, వాగ్యానాయక్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పిడుగురాళ్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): తుమ్మలచెరువు చెట్టు వద్ద ఈ నెల 3వ తేదీ సాయంత్రం సాంబశివరావు, ఖాదర్‌వలి, అమీర్, శ్రీనివాసరావుల మధ్య ఘర్షణ ఏర్పడింది. ఈ ఘర్షణలో అమీర్ బీరు సీసాతో ఖాదర్‌వలి(47)ని పొడిచాడు. గాయాలపాలైన ఖాదర్‌వలి ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటూ శనివారం ఉదయం మృతి చెందాడు. ఈ ఘటనపై ఎస్ఐ మోహన్ కేసు నమోదు చేశారు.

గుర్తుతెలియని మృత దేహం

దాచేపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): దాచేపల్లి మండలం తక్కెళ్ళపాడులో గుర్తుతెలియని మృతదేహం ఉన్నట్టు స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెదగార్లపాడు వెళ్లే రహదారి పక్కనే ఉన్న పత్తి చేలో 40 నుంచి 50 సంవత్సరాల వయస్సు కలిగిన పురుషుడి మృతదేహం గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తిరుపతమ్మకు కూటమి నేతల నివాళి

పిడుగురాళ్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 20వ వార్డుకు చెందిన సివిల్ కాంట్రాక్టర్, కాపు నేత నూతి నారాయణ తల్లి తిరుపతమ్మ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడంతో కూటమి శ్రేణులు శనివారం తిరుపతమ్మ మృతదేహం వద్ద నివాళులర్పించి నారాయణను పరామర్శించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కేవీ సుబ్బారావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు, ఏఎంసీ చైర్మన్ తురకా వీరస్వామి, పాండురంగ శ్రీను, వడ్డవల్లి సాంబశివరావు, వున్నం వెంకట్రావు, కామిశెట్టి రమేష్, కొల్లి రామకృష్ణ, యరగాని వెంకట్, జెమిని రామకృష్ణ, బిజిలి వెంకట్రావు, పలువురు కాపు సంఘ నేతలు నాంచారయ్యలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

అంతర్జాతీయ బాలికల దినోత్సవం

దుర్గి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): దుర్గిలోని కస్తూర్బా గాంధీ బాలికల గిరిజన గురుకుల విద్యాలయంలో శనివారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌వో ఆకుల ఆశాజ్యోతి మాట్లాడుతూ బాలికల హక్కుల పరిరక్షణకు ఐక్యరాజ్య సమితి ప్రతి సంవత్సరం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు.

భూములిచ్చిన రైతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

● రోడ్డుపై వంటావార్పుతో బాధితుల నిరసన
● శ్రీసిమెంట్స్ ఫ్యాక్టరీ వద్ద రైతుల ధర్నా


సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ధర్నా చేస్తున్న రైతులు

దాచేపల్లి, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణానికి పంట భూములిచ్చిన రైతులకు పబ్లిక్ హియరింగ్‌లో ఇచ్చిన హామీలో భాగంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్న యాజమాన్యం రైతులపై చూపుతున్న నిర్లక్ష్య దోరణికి నిరసనగా బాధిత రైతులు వంటావార్పు చేసి ధర్నా నిర్వహించారు. శనివారం దాచేపల్లి, కారంపూడి గ్రామాల మధ్య ఉన్న పెదగార్లపాడు సమీపంలో నిర్మించిన సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం భూములు కోల్పోయిన రైతులకు చెందిన అర్హత కలిగిన వ్యక్తులకు కల్పిస్తామన్న ఉద్యోగ అవకాశాలను కల్పించటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీ నిర్మించి సంవత్సరాలు కావస్తున్నా తమకు జీవనోపాధి కల్పించకపోవటంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యాజమాన్యం నిర్లక్ష్యానికి నిరసనగా వంటా వార్పు కార్యక్రమాన్ని చేపట్టి మెయిన్ గేటు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదగార్లపాడు, ఇనుపరాజుపల్లి గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. యాజమాన్యం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని వారు కోరుతున్నారు.

రైతులను మోసం చేస్తున్న శ్రీసిమెంట్స్

● టీడీపీ మండల అధ్యక్షుడు సురేష్‌యాదవ్

కారంపూడి : శ్రీసిమెంట్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులను మోసం చేస్తోందని టీడీపీ మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్‌యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని ఇనుపరాజుపల్లి వద్ద గల శ్రీసిమెంట్స్ ఫ్యాక్టరీ వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సురేష్ యాదవ్ మాట్లాడుతూ ఫ్యాక్టరీ వస్తే తమ పిల్లల జీవితాలు బాగుపడతాయని బావించిన దాచేపల్లి, కారంపూడి మండలాలకు చెందిన రైతులు తమ పొలాలను తక్కువ ధరలకు సిమెంట్ ఫ్యాక్టరీ మైనింగ్ కోసం ఇచ్చారన్నారు. ఉన్నతాధికారులకు, నేతలకు విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని, అందుకే ఫ్యాక్టరీ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించకుంటే తమ పొలాల్లోని మైనింగ్‌ను అడ్డుకుంటామని హెచ్చరించారు. ధర్నాపై స్పందించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.. గురజాల ఆర్డీవో మురళీకృష్ణను ఫ్యాక్టరీ వారితో సంప్రదించాలని ఆదేశించారు. కారంపూడి తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ ఫ్యాక్టరీ వద్దకు చేరుకొని రైతులతో మాట్లాడారు. ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని సంప్రదించగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రక్రియను ఈనెలాఖరుకల్లా మొదలు పెడతామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు.

పల్నాడు, రేపల్లె ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు హాల్ట్ కల్పించాలి


ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుకు వినతిపత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

పెదకూరపాడు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి) : పెదకూరపాడు రైల్వే స్టేషన్‌లో గుంటూరు - హైదరాబాద్‌ల మధ్య నడిచే పల్నాడు, రేపల్లె ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు పెదకూరపాడు స్టేషన్‌లో హాల్ట్ కల్పించేలా చూడాలని అరసం రాష్ట్ర కార్యదర్శి కొమ్మాలపాటి శరత్‌చంద్ర జ్యోతిశ్రీ కోరారు. గుంటూరులో నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణ దేవరాయలను శనివారం పెదకూరపాడుకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, పెద్దలు కలసి వినతిపత్రాన్ని అందించారు. గత ఏడాది విజయవాడలో జరిగిన దక్షణ మధ్య రైల్వే జోనల్ సమావేశంలో జనరల్ మేనేజర్ పెదకూరపాడులో ఒక్క ఎక్స్‌ప్రెస్ కైనా హాల్ట్ కల్పిస్తానని హామీ ఇచ్చారని, ఇంకా అమలు చేయలేదని, ఈ విషయంపై ఎంపీ మాట్లాడాలని ఎంపీని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బెల్లంకొండ రామగోపాలరావు, టీడీపీ నాయకులు అర్తిమళ్ళ రమేష్, బాష్యం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌తో మేలు


హుస్సేన్ నగరంలో జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న టీడీపీ శ్రేణులు

పెదకూరపాడు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి) : ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రకటించిన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌తో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని టీడీపీ జిల్లా నాయకులు భాష్యం ఆంజనేయులు, మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామగోపాలరావు, గల్లా బాబూరావులు శనివారం అన్నారు. మండలంలోని బుచ్చయ్యపాలెం, హుస్సేన్‌నగరం, రామాపురం గ్రామాల్లో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవిం గ్స్ కార్యక్రమంపై ప్రజలకు, చిన్నచిన్న వ్యాపారులకు టీడీపీ శ్రేణులు అవగాహన కల్పించారు. జీఎస్టీ రేట్లు తగ్గింపుతో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గటంతో పాటు రైతులకు అవసరమైన పనిముట్ల ధరలు కూడా తగ్గాయని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, తెలుగుమహిళా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ ముంతాజ్‌లు అన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో తెలుగురైతు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పరుచూరి పూర్ణచంద్రరావు, తెలుగుయువత మండల అధ్యక్షుడు గల్లా శివనాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

● దుర్గిలోని ఎలక్ట్రానిక్ షాపు యజమానులకు శనివారం జీఎస్టీ ఉద్యోగి రాంజీ సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కల్పించారు. జీఎస్టీ తగ్గింపు ధరలపై దుకాణదారులకు వివరించారు. అనంతరం కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత భవిష్యత్తుకు, ఉద్యోగ సాధనకు చిరునామా ఏపీఆర్‌డీసీ

● కళాశాల పూర్వ విద్యార్థులు


సమావేశంలో మాట్లాడుతున్న పూర్వ విద్యార్థి శివకుమార్

విజయపురిసౌత్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు, ఉద్యోగ సాధనకు చిరునామా స్థానిక ఏపీఆర్‌డీసీ కళాశాల అని ఆ కళాశాల పూర్వ విద్యార్థులైన ఐఏఎస్ అకాడమీ ఫ్యాకల్టీ శరత్‌చంద్ర, ఫ్యాకల్టీ హెడ్ శివకుమార్‌లు అన్నారు. శనివారం కళాశాలలో విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పాఠ్యాంశాలపై అవగాహన, పూర్వ ప్రశ్నాపత్రాల సమీక్ష, నిశ్చితత్వం, ప్రణాళిక, నిరంతర అభ్యాసం, పరిసరాల స్వచ్ఛత, శుభ్రత, మానసిక ఆరోగ్యం, సానుకూల దృక్పథాలు పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి ప్రాథమిక సూత్రాలు అన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల మోడల్ జూనియర్ కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు సాంబశివరావు, ప్రిన్సిపాల్ నయీంబాను, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీపీపీ విధానంపై కనీస అవగాహన లేని వైసీపీ

● రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ ఏపూరి నాగేశ్వరరావు

క్రోసూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): పీపీపీ విధానంపై మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డికి గానీ, ఆ పార్టీ నాయకులకు గానీ కనీస అవగాహన లేదని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ ఏపూరి నాగేశ్వరరావు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కాంద్రు కాశయ్య, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నలజాల సదాశివరావు అన్నారు. శనివారం క్రోసూరులో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ విధానంపై అవగాహన లేకపోవటం వల్లే వైసీపీ నాయకులు నానాయాగీ చేస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని, మెడికల్ కళాశాలల పేరుతో మరోసారి ప్రజలను మభ్యపెట్టి రాష్ట్రంలో వైషమ్యాలు చెచ్చగొట్టాలని చూస్తున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్మాణాలు ప్రారంభించిన మెడికల్ కళాశాలలు కనీసం కూడా 20 శాతం కూడా పూర్తి కాలేదని, ప్రజలపై మోయలేనన్ని అప్పుల భారాన్ని మోపి అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. సమావేశంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ దుద్దుల యెహాన్, తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షుడు తోక వెంకటరావు, గుడిపాడు బాషా, బండారు మైసూర్ బాబు, షేక్ సలాం, మాజీ సొసైటీ అధ్యక్షులు నీలం రామారావు, అనుమాల పూర్ణ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత నడుం బిగించాలి

● ఎక్సైజ్ సీఐ తులసి


క్రోసూరులో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన మాదక ద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ

క్రోసూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): గంజాయి, సారాయి, మద్యం వంటి మాదక ద్రవ్యాలను సమాజం నుంచి తరిమి కొట్టేందుకు యువతీ యువకులు నడుం బిగించాల్సిన అవసరం ఉందని క్రోసూరు ఎక్సైజ్ సీఐ టీ తులసి అన్నారు. శనివారం సాయంత్రం క్రోసూరు నాలుగు రోడ్ల సెంటర్లో మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా యువతను చైతన్య పరుస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతీ యువకులు ఒక్కసారి మత్తు పదార్థాల బారిన పడితే వారి జీవితం అంధకారమవుతుందన్నారు. క్రోసూరు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌వోబీ నిర్మాణ పనులు ప్రారంభం


జానపాడు రోడ్డులో జరుగుతున్న ఆర్‌వోబీ పనులు

పిడుగురాళ్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జానపాడు రోడ్డులో ఆర్‌వోబీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పిల్లర్స్ కోసం గుంతలు తీసే పనులు మొదలయ్యాయి. సెంట్రల్ రోడ్డు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్ఐఎఫ్) సుమారు రూ.55 కోట్ల 50 లక్షల నిధులు ఆర్‌వోబీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. నిర్మాణానికి సంబంధించిన టెక్నికల్ పనులు పూర్తవడంతో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పనులు వేగవంతం చేసి సకాలంలో నిర్మాణం పూర్తిచేసి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పనులు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే యరపతినేని సంబంధిత అధికారులను కోరారు.

నారా భువనేశ్వరి సేవలు తెలుగుజాతికి ఆదర్శం

● ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి రెండు తెలుగు రాష్ట్రాల్లో అందిస్తున్న సేవలు తెలుగుజాతికి ఆదర్శమని మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా విస్తారమైన, అప్రతిహతమైన ప్రజాసేవలు అందించినందుకు ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ డిస్టింగ్విష్ ఫెలోషిప్ అవార్డుకు- 2025కు నారా భువనేశ్వరి ఎంపిక కావడం ఆడపడుచులకు ఎంతో గర్వకారణమన్నారు. దేశవ్యాప్తంగా విశిష్ట వ్యక్తులకు మాత్రమే అందించే ఈ అవార్డుకు ఎంపికకావడం గౌరవ ప్రదమన్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డు వరించిన సందర్భంగా భువనేశ్వరికి బ్రహ్మానందరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావును ఎమ్మెల్యే బాష్యం ప్రవీణ్ ఎస్పీ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నియోజకవర్గంలోని పలు అంశాలపై చర్చించారు. (పెదకూరపాడు)

నేడు దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ


హోమాలు నిర్వహిస్తున్న భక్తులు

కారంపూడి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఒప్పిచర్ల గ్రామ శివారులోని నల్లమల అడవుల్లో స్వయంభుగా వెలసిన శ్రీధనమల్లేశ్వరి ఆలయంలో శ్రీదత్తాత్రేయ స్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఆదివారం ఘనంగా నిర్వహించనున్నారు. దత్తపీట గణపతి సచ్చిదానంద స్వామి అనుగ్రహంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మూడు రోజులుగా యాగశాలలో ప్రత్యేక హోమాలు జరుపుతున్నారు. దత్తాత్రేయస్వామి మూలవిరాట్, ధ్వజస్తంభాలకు టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంగులూరి పుల్లయ్య ప్రత్యేక అభిషేకాలు జరిపారు.

ఈపంట నమోదు ప్రథకాలకు ప్రామాణికం

నకరికల్లు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు పంట నమోదు ఈకేవైసీ తప్పనిసరి అని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలకు ఇదే ప్రామాణికం అని వ్యవసాయ అధికారి కే దేవదాసు తెలిపారు. ఈనెల 25వ తేదీ లోగా ఈపంట నమోదు చేసుకోవటానికి ఆఖరి తేదీ అని ఆయన చెప్పారు.

ఉపాధి శ్రామికులకు ఈకేవైసీ తప్పనిసరి

నకరికల్లు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉన్న శ్రామికులంతా ఈకేవైసీ చేయించుకోవాలని ఏపీవో జీ ప్రసాదు తెలిపారు. ఉపాధి హామీ పనులను చేయటానికి, చేసిన పనులకు వ్యక్తిగత ఖాతాల్లో నగదు జమకావటానికి ఈకేవైసీ అవసరమని ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసిందని వివరించారు.

అమూల్య ప్రియదర్శినికి సన్మానం



మిస్ ఇండియా యూఐ అమూల్య ప్రియదర్శినికి సన్మానం

సత్తెనపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : అందాల పోటీల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన అమూల్య ప్రియదర్శినిని శనివారం సాయంత్రం పొట్టి శ్రీరాములు పార్కు ఏరియా ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అగ్నిమాపక శిక్షణా కేంద్రం అధికారి కాపు సత్యనారాయణ, చిలకా రమేష్, శైలజ, డీడీఆర్, చలువాది చిన సత్యనారాయణ, కాపుగంటి రత్తయ్య, పోతులూరయ్య, రాజవరపు శివ నాగేశ్వరరావు, జొన్నలగడ్డ విజయకుమార్, సుబ్బారావు, దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ఏపీఎన్జీవో గురజాల అధ్యక్షుడిగా హనుమంతరావు


ప్రమాణ స్వీకారం చేస్తున్న ఏపీఎన్జీవో నూతన కమిటీ సభ్యులు

గురజాలటౌన్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ఏపీఎన్జీవో గురజాల అధ్యక్షుడిగా ఉన్నం హనుమంతరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకారం గురజాల ఎన్జీవోకు నూతన అధ్యక్షుడిగా నామినేషన్ స్వీకరించారు. కాగా ఉన్నం హనుమంతరావు తరుపున 11 మంది నామినేషన్ సమర్పించారు. హనుమంతరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్జీవో చైర్మన్ మార్లపాటి రామకృష్ణ నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. సెక్రటరీగా వేముల శ్రీనివాసరావు, అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కందిమళ్ల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా అల్లం శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.

అత్యుత్తమ పాలన చేస్తున్న సీఎం చంద్రబాబు

● ఉనికి కోసమే జగన్ డ్రామాలు : శిల్పారామం చైర్మన్ మంజులారెడ్డి


సమావేశంలో శిల్పారామం చైర్మన్ చేౖరెడ్డి మంజులారెడ్డి, టీడీపీ నేతలు

రెంటచింతల, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అత్యుత్తమ పాలన చేస్తున్న గొప్ప వ్యక్తి సీఎం నారా చంద్రబాబునాయుడని శిల్పారామం చైర్మన్ చేౖరెడ్డి మంజులారెడ్డి అన్నారు. సీఎంగా 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం రెంటచింతల టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణలు చేపట్టి భారంగా ఉన్న విద్యుత్ బిల్లులు తగ్గిస్తున్నారని, 1997లో జన్మభూమి పేరుతో ప్రజల వద్దకు పాలన తీసుకొచ్చారని గుర్తు చేశారు. టీడీపీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో వైసీపీని జనం మరచిపోతున్న తరుణంలో మెడికల్ కళాశాలల వద్ద డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. కల్తీ మద్యం వ్యవహారంలో చంద్రబాబు నిక్కచ్చిగా వ్యవహరిస్తున్నారని తప్పు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. నెలకు రెండు లక్షలు జీతాలు తీసుకుంటున్న వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చి నిర్మాణాత్మక ప్రతిపక్ష పోషించాలన్నారు. ఈ సమావేశంలో మండలపరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు జి.సుమంత్‌రెడ్డి, బోడపాటి రామకృష్ణ, తోటకూర దుర్గ, మూలి రాయప రెడ్డి, సైదులు యాదవ్, శౌౖరెడ్డి,నాళం పెదబాబు, కొత్త గోపాలరావు, కొత్త అంజి, మాజీ సర్పంచ్ సుంకయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు దోహదం


సుగాలీ కాలనీ హైస్కూల్లో పల్నాడు జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభించిన మున్సిపల్ మాజీ చైర్మన్ ఎలినేడి రామస్వామి

సత్తెనపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మున్సిపల్ మాజీ చైర్మన్ ఎలినేడి రామస్వామి అన్నారు. పట్టణంలోని సుగాలీకాలనీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పల్నాడు జిల్లా నరేష్ మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. చదువుతో పాటు విద్యార్థుల ఎదుగుదలకు క్రీడలు అవసరమన్నారు. పల్నాడు జిల్లా నుంచి 180 మంది క్రీడాకారులు పోటీలకు హాజరయ్యారు. మ్యాచ్ లీగ్ కమ్ లీగ్ సిస్టమ్‌లో ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో దరువూరి నాగేశ్వరరావు, పోతంశెట్టి వెంకటేష్, పురుషోత్తంనాయక్, రామకృష్ణనాయక్, నూర్‌బాషా జానీబాబు, నాగుల్ మీరా, షేక్ సుభానీ, రామిరెడ్డి, సుధారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదాయాన్ని ప్రజల సంక్షేమానికి మలచడమే ధ్యేయం

● టీడీపీ సీనియర్ నేత యాగంటి మల్లికార్జునరావు


సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో మాట్లాడుతున్న యాగంటి

మాచర్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ ద్వారా సమకూరుతున్న ఆదాయాన్ని ప్రజల సంక్షేమానికి మలచడమే కూటమి ధ్యేయమని టీడీపీ సీనియర్ నేత, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. శనివారం కూటమి నేతలు పట్టణంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణంలోని వ్యాపార సంస్థలను సందర్శించి జీఎస్టీ రేటు తగ్గించి అమ్ముతున్నారా లేదా అని వ్యాపారుల నుంచి తెలుసుకున్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై వివరించారు. ఈ కార్యక్రమంలో తిక్కా కొండలు, బొట్టు కోటేశ్వరరావు, బండ్ల బ్రహ్మం, మాజీ కౌన్సిలర్ సంతోష్, దేవరశెట్టి బ్రహ్మం, షేక్ మస్తాన్‌వలి, ఈశ్వరయ్య, రఫీ, స్వామి, కృష్ణ, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత లేకుండా చేసిన ఘనత కూటమిదే


పీసపాడులో యూరియా పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు, వ్యవసాయాధికారులు

క్రోసూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రైతులకు సకాలంలో యూరియా అందించి కొరత లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వానిదేనని తెలుగురైతు మాజీ అధ్యక్షుడు కంచేటి నరసింహారావు అన్నారు. శనివారం మండలంలోని పీసపాడులో రైతులకు యూరియా కట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గానికి యూరియా అదనపు కేటాయింపులు తేవటంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఎంతో కృషి చేశారన్నారు. ఇప్పటి వరకు మండలంలో వేలాది బస్తాల యూరియాను పంపిణీ చేశారన్నారు. ఏవో వీ వేణుగోపాల్ మాట్లాడుతూ యూరియా కొరత లేనందున ఎప్పుడు అవసరమైతే అప్పుడు రైతులు తీసుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నేలవల్లి భూపతిరావు, కాళి ప్రసాదు, సాంబశివరావు, గంగాధర్, నియోజకవర్గ రైతుసంఘం నాయకులు కంచేటి పెద్దబ్బాయి చౌదరి పాల్గొన్నారు.

కోటి సంతకాల ఉద్యమాన్ని జయప్రదం చేయాలి

● మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

క్రోసూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం పేరుతో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నదని, దీన్ని ప్రజలందరూ తీవ్రంగా వ్యతిరేకించాలని మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పిలుపు నిచ్చారు. శనివారం క్రోసూరులోని నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో పీపీపీ విధానానికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమం పోస్టర్లను పార్టీ నాయకులతో కలసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 12వ తేదీ వరకు కోటి సంతకాల ప్రజాఉద్యమం నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెలది అప్పారావు, చిలక చంద్రయ్య, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ సాంబిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

క్రీడల్లో జ్యోతిరావు పూలే విద్యార్థుల ప్రతిభ

దాచేపల్లి, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో దాచేపల్లి మండల స్థాయిలో జరిగిన పలు క్రీడా పోటీల్లో మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారు. అండర్- 14, 17 విభాగాల్లో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో వారు విజేతలుగా నిలిచారు. రన్నింగ్‌లో గోపి రాజు, అవినాష్ మొదటి స్థానం, ట్రిపుల్ జంప్‌లో భవానీ శంకర్ మొదటి స్థానం, రన్నింగ్‌లో శ్రీహరి రెండో స్థానం, రిలేలో నిఖిల్, దినేష్, విజయబాబు మొదటి స్థానాల్లో నిలిచారు. విజేతలను ప్రిన్సిపాల్ పరమేశ్వరరావు, ఏటీపీ జ్యోతి, బాలాజీనాయక్‌లు అభినందించారు.

◆ పిడుగురాళ్ల, నడికూడి రైల్వే స్టేషన్లలో నిలిచిన సేవలు

వాహన పార్శిల్‌కు.. పక్క రాష్ట్రానికి వెళ్లాల్సిందే!

◆ హైదరాబాద్, ఇతర ప్రాంతాల ఉద్యోగులకు ఇబ్బందులు

పిడుగురాళ్ల, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పల్నాడు ప్రాంతంలోని పిడుగురాళ్ల, నడికూడి రైల్వేస్టేషన్ల నుంచి హైదరాబాద్, చెన్నై, తిరుపతి, విశాఖపట్టణం, విజయవాడ తదితర ప్రాంతాలకు రోజు వందలాది మంది రైలు ప్రయాణం చేస్తుంటారు. పల్నాడు, జన్మభూమి రైళ్ల ప్రయాణికుల్లో సగం మంది పిడుగురాళ్ల నుంచే హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తుంటారు.


పిడుగురాళ్ల రైల్వేస్టేషన్

పిడుగురాళ్ల రైల్వేస్టేషన్‌కు చిలకలూరిపేట, నరసరావుపేట, రొంపిచర్ల, అద్దంకి ప్రాంతాల నుంచి కూడా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులు వస్తుంటారు. మాచర్ల, వినుకొండ, రెంటచింతల, గురజాల, దుర్గి, కారంపూడి ప్రాంతాల నుంచి కూడా ప్రయాణికులు వివిధ మార్గాల్లో ప్రయాణించేందుకు నడికూడి నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. తగినంత ఆదాయం కూడా రైల్వే శాఖకు సమకూరుతోంది. దీంతో సుమారు రూ.40 కోట్లతో పిడుగురాళ్ల, నడికూడి రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ పనులు వేగవంతంగా పూర్తవు తున్నాయి. వచ్చే మార్చి నాటికి ప్రారంభిం చేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. అయితే నడికూడి, పిడుగురాళ్ల రైల్వేస్టేషన్ల నుంచి ద్విచక్ర వాహనాలను పార్శిల్ చేసే సౌకర్యం కొవిడ్ సమయం నుంచి నిలిచిపోయాయి. హైదరాబాద్, విశాఖపట్టణం, తిరుపతి ప్రాంతాలలో పనిచేసే ఐటీ ఉద్యోగులు అనేక మంది పిడుగురాళ్ల, నడికూడి రైల్వే స్టేషన్లలో ద్విచక్ర వాహనాల పార్శిల్ సౌకర్యం లేకపో వడంతో ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ రైల్వేస్టేషన్‌కు వెళ్లి వాహనాలను పార్శిల్ చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఎక్కువమంది విద్యార్థులు ద్విచక్ర వాహ నాలపైనే హైదరాబాద్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో పలు ప్రమాదాలకు గురైన ఘటనలు ఉన్నాయి. ఇప్పటి కైనా రైల్వే శాఖ అధికారులు స్పందించి నడికూడి, పిడుగురాళ్ల రైల్వేస్టేషన్ల నుంచి వా హనాల పార్శిల్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకు రావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

రాష్ట్ర భవిష్యత్తే సీఎం చంద్రబాబు ధ్యేయం

◆ కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

కొల్లిపర, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : దాతల సహకారంతో కమ్యూనిటీహాళ్ల నిర్మాణం చేపట్టడం అభినందనీయమని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తే సీఎం చంద్రబాబు నాయుడి ధ్యేయమన్నారు. శనివారం మండల పరిధిలోని చక్రాయపాలెంలో డాక్టర్ పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి కమ్యూనిటీ హాలును రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. జనసేన రాష్ట్ర నాయకుడు, అంతరిక్ష శాస్త్రవేత్త చందు సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. అలాగే అత్తోటలో నూతన కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మంత్రి నాదెండ్లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇరు కార్యక్రమాల్లో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ.. చక్రాయపాలెం కమ్యూనిటీ హాలు కాంపౌండ్ వాల్‌తో పాటు కిచెన్ నిర్మాణాలకు రూ.13లక్షల నిధులను సమకూర్చనున్నట్లు తెలిపారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఈ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి మాజీ సర్పంచ్ చందు నాగేశ్వరరావు విశేష కృషి చేశారన్నారు. చిరంజీవి ఎంపీ నిధుల నుంచి కమ్యూనిటీహాలు అభివృద్ధి కోసం నాడు రూ.25 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి ఎంపీ నిధుల నుంచి రూ.31లక్షలతో పాటు కల్యాణ మండపానికి సరిపడ తన సొంత నిధులతో గ్రానైట్ వేయించడం జరిగిందన్నారు. చక్రాయపాలెం నుంచి జంపనీ వరకు రోడ్డు, దావులూరు వరకు రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణాలు పరిశీలనలో ఉన్నాయన్నారు. అత్తోటలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అమెరికాలో తనతోటి డాక్టర్ సూదనగుంట రాఘవేంద్రప్రసాద్, కల్యాణి ప్రసాద్ అత్తోట గ్రామంలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ.45లక్షలు నిధు లు ఇవ్వడం జరిగిందన్నారు. మంత్రి నాదెండ్ల మా ట్లాడుతూ.. అత్తోట నుంచి యాదవపాలెం వరకు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. అనం తరం కమ్యూనిటీహాలు స్థలదాత అద్దంకి నాగరత్నమ్మను మంత్రులు పెమ్మసాని, నాదెండ్ల, ఎమ్మెల్సీ ఆలపాటి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్ లక్ష్మీకుమారి, ఇన్‌చార్జి తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో విజయలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు అడపాల నాగేశ్వరరావు, ఎం పీటీసీలు అమ్మిశెట్టి హరికృష్ణ, బి. వెంకటేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ హరిబాబునాయుడు, కార్పొరేషన్ డైరెక్టర్ దివ్వెల మధుబాబు, డీసీ వైస్ చైర్మన్ తోట ఏడుకొండలు, సర్పంచ్ నరాలశెట్టి పుట్లమ్మ, టీడీపీ నాయకులు వంగా సాంబిరెడ్డి, దివ్వెల ఏడుకొండలు, దాసరి నరస్య్య, కొఠారు అంజనేయులు, వరికూటి నాగరాజు, అల్లా భక్షు, కుమ్మరి సాల్మన్‌రాజు పాల్గొన్నారు.


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి పెమ్మసాని, మంత్రి మనోహర్


సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి, గాదె వెంకటేశ్వరరావు

మీ నిర్లక్ష్యం వల్లే.. ఈ దుస్థితి

●బీసీ సంక్షేమ శాఖ డీడీపై విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం ●హాస్టల్‌లోని పిల్లలను తీసుకెళ్తామని పట్టు

పెదనందిపాడు,అక్టోబరు, 11(ఆంధ్రజ్యోతి): 'మా పిల్లలను మీకు అప్పగిస్తే.. మీరు ఇలాగేనా చూసుకునేది. మీ కాసుల కోసం మా పిల్లలకు కల్తీ ఆహారం పెట్టి ప్రాణాల మీదకు తీసుకువస్తారా?' అంటూ అన్నపర్రు బీసీ హాస్టల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు ఆ శాఖ అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీసీ హాస్టల్‌లో కల్తీ ఆహారం కారణంగా 54 మంది విద్యార్థులు అనారోగ్యంతో ఆసుపత్రిపాలైన ఘటనపై తల్లిదండ్రులు తీవ్రంగా స్పందించారు. ఇంత జరుగుతున్నా తమకు కనీసం సమాచారం కూడా ఇవ్వకపోవడమేమిటంటూ బీసీ సంక్షేమశాఖ డీడీ మయూరిని నిలదీశారు. హాస్టల్ విషయాలను బయటివారికి చెబితే..పిల్లలను కొట్టి బెదిరిస్తున్నారన్నారు. దీంతో వారు భయాందోళనకు గురై ఎవరికీ చెప్పకుండా ఉండిపోతున్నారన్నారు. కనీసం ఉన్నతాధికారులు హాస్టల్‌ను తనిఖీ చేసి ఉంటే ఈ పరిస్థితి ఏర్పడేది కాదని, ఇప్పటికైనా పిల్లలను తమకు అప్పగించాలని అధికారులపై మండిపడ్డారు. తమ పిల్లలకు ఏమైనా జరిగితే పరిస్థితి ఏమిటంటూ అధికారులను ప్రశ్నించారు. దీనికి గల కారణాలను స్పష్టం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

● కొనసాగుతున్న వైద్య శిబిరం

అన్నపర్రు బీసీ హాస్టల్‌లో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థుల కోసం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు కొనసాగుతున్నాయి. డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, తహసీల్దార్ హేనాప్రియ, ఎంపీడీవో స్వామిరెడ్డి శిబిరాన్ని పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 15 మంది విద్యార్థులకు వైద్యం అందిస్తున్నారు. 9 మంది విద్యార్థులను మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు.


వైద్యశిబిరం వద్ద విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న అధికారులు

పిల్లలను ఇళ్లకు పంపించాలి

అస్వస్థతకు గురైన తమ పిల్లలను ఇళ్లకు పంపించాలంటూ వైద్య శిబిరం వద్ద తల్లిదండ్రులు అధికారులను వేడుకున్నారు. తహసీల్దార్ హేనాప్రియ తల్లిదండ్రులకు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా.. పిల్లలను తీసుకెళ్లాల్సిందేనంటూ పట్టుబట్టి కూర్చున్నారు. విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా కుదుట పడిన తరువాతనే పంపిస్తామని, తప్పనిసరిగా తీసుకెళ్లాలనుకుంటే తల్లిదండ్రుల పూచీకత్తుపై మాత్రమే పంపుతామని తెలపడంతో వారు ఇక్కడే ఉంచుతామని తెలిపారు.

హాస్టల్ పరిసరాల్లో పారిశుధ్య పనులు

అన్నపర్రు బీసీ హాస్టల్ పరిసరాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని డీపీవో నాగసాయికుమార్ ఆదేశాల మేరకు.. పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామంలో కూడా పారిశుధ్య పనులు చేపట్టి.. ట్యాంకు వాటర్‌ను క్లోరినేషన్ చేయించారు. గ్రామంలో ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు వేయరాదని, పరిసరాలు పరిశుభ్రత పాటించాలని గ్రామస్థులకు సూచించారు.

భ్రమరాంబ వడ్డాణంలోని బంగారం ఏమైంది?

పెదకాకాని, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పెదకాకాని భ్రమరాంబ అమ్మవారికి ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి బహూకరించిన 132 గ్రాముల బంగారు వడ్డాణంలో 30 గ్రాముల బంగారం తరుగుదల జ్యూయలరీ వెరిఫికేషన్ అధికారి(జేవీవో) తనిఖీలో వెలుగు చూసింది. ఈ ఏడాది ఆగస్టులో జరిగిన వెరిఫికేషన్‌లో తరుగుదల విషయం బయటపడగా.. తిరిగి బంగారం చేయిస్తామని చెప్పిన అర్చకులు నిర్లక్ష్యంగా ఉండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి రోజు అమ్మవారికి వడ్డాణం అలంకరించి, భద్రపరచాల్సిన బాధ్యత ఆలయ అర్చకుల మీదే ఉంది. ఈ క్రమంలో వడ్డాణానికి ఉన్న గొలుసులు ఊడిపోయాయి. మధ్యలో వడ్డాణం విరిగిపోయింది. అయినా అర్చకులు ఈ విషయాన్ని ఆలయ ఉప కమిషనర్ దృష్టికి తీసుకురాలేదు. ఆగస్టులో గుంటూరు ఆలయాల జ్యూయలరీ వెరిఫికేషన్ అధికారి సైదమ్మబాయి పెదకాకాని శివాలయంలో బంగారు ఆభరణాలను తనిఖీ చేశారు. ఈ విషయాన్ని ఆలయ ఉప కమిషనర్ లీలా కుమార్, అర్చకులకు ఆమె తెలిపారు. ఈ క్రమంలో బంగారం తిరిగి చేయిస్తామని నలుగురు అర్చకులు ఉప కమిషనర్ ముందు ఒప్పుకున్నారు. ఈ ఘటనపై వివరణ కోరగా.. బాధ్యతారాహిత్యంగా ఉన్న అర్చకులపై చర్యలు తీసుకుంటామని ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలాకుమార్ తెలిపారు.

లారీ ఓనర్స్, మిర్చి ట్రేడర్స్ వివాదం సశేషం

● ప్రజాప్రతినిధులకు ఇరువర్గాలు తమ వైఖరి నివేదన
● లారీలను అడ్డుకుంటే కొనుగోళ్లు నిలిపేస్తామంటున్న ట్రేడర్లు

గుంటూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మిర్చి సరుకుల రవాణా విషయంలో లారీ యజమానుల సంఘం, ఎగుమతుదారుల మధ్యన తలెత్తిన వివాదం పరిష్కారం కావడం లేదు. ప్రజాప్రతినిధులు ఇరువర్గాలను వేర్వేరుగా పిలిపించి మాట్లాడినప్పటికీ ఒక అంగీకారం కుదరలేదు. మిర్చి ఎగుమతులకు లారీలను కిరాయికి పెట్టకుండా యూనియన్ నాయకులు ఒత్తిడి చేస్తున్నారు. సోమవారం వరకు లారీలు పెట్టకపోతే యార్డులో మిర్చి కొనుగోళ్లను నిలిపేయాలనే నిర్ణయానికి ట్రేడర్లు వచ్చారు. గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఒక్క రోజు ట్రేడ్ నిలిచిపోయినా రూ.లక్షల్లో నష్టం వాటిల్లుతుంది. అలానే జీఎస్టీ రూపంలోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయానికి చిల్లు పడుతుంది. ప్రస్తుతం బంగ్లాదేశ్ బోర్డర్‌కు మిర్చి లారీలను రూ.1.30 లక్షల కిరాయికి యజమానులు పెడుతున్నారు. ఇది ఆమోదయోగ్యంగా ఉండటంతో ట్రేడర్లు కూడా భారీ మోతాదులో మిర్చి టిక్కీలను రవాణ చేస్తున్నారు. అయితే దీనిని రూ. 1.70 లక్షలకు పైగా పెంచాలని లారీ యజమానుల సంఘం డిమాండ్ చేస్తోంది. ఇంతకంటే ఎవరైనా తక్కువ కిరాయికి లారీలు లోడింగ్‌కు పెడితే అడ్డుకొంటున్నారు. దీంతో గత పది రోజుల నుంచి మిర్చి ఎగుమతులు సరిగా జరగడం లేదు. ఎగుమతిదారులు కొనుగోలు చేసిన సరుకు కోల్డ్‌స్టోరేజ్‌లు, గోడౌన్లలోనే ఉండి పోయింది.

ఎమ్మెల్యే గళ్లా మాధవి వద్ద ఇప్పటికే ఇరువర్గాలు తమ వాదనలను వినిపించాయి. అయితే ఎవ్వరూ వెనక్కు తగ్గడం లేదు. కిరాయి రూ. 40 వేలు పెంచాల్సిందేనని యూనియన్ నేతలు పట్టుబడుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే రేపటి రోజున సీజన్‌లో రూ. 2 లక్షలు అడిగినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదని ట్రేడర్లు అంటున్నారు. రాష్ట్రంలో మరే వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో లేని యూనియన్ అజమాయిషి ఇక్కడ ఏమిటని వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు. మొత్తం 17 మంది బ్రోకర్లు మిర్చి యార్డుని శాసించే స్థాయికి చేరారని ట్రేడర్లు ఆరోపిస్తుండగా... ఏడు, ఎనిమిది మంది ట్రేడర్లు తమపై లేనిపోని అబాండాలు వేస్తున్నారని లారీ యజమానులు చెబుతున్నారు.

కేఎల్‌యూలో ఘనంగా ముగిసిన సమ్యక్

తాడేపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో సమ్యక్ వేడుకలు శనివారం ఘనంగా ముగిశాయి. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించే లక్ష్యంతో వర్సిటీ ఏటా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవాన్ని సమ్యక్ పేరుతో నిర్వహిస్తోంది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా వివిధ కళాశాలలు, వర్సిటీలకు చెందిన విద్యార్థులు 25 వేల మంది రిజిస్టరు చేసుకున్నారని సమ్యక్ చైర్మన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ తెలిపారు. ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ముఖ్య అతిథిగా ఎంఫోసిస్ ఇండియా క్యాంపస్ హెడ్ జాషువ డేవిడ్, గౌరవ అతిథిగా హెచ్‌సీఎల్ టెక్ అసోసియేట్ ఉపాధ్యక్షుడు శివప్రసాద్ హాజరయ్యారు. సినీ గాయని గీతామాధురి ముఖ్య అతిథిగా హాజరై పలు గేయాలను ఆలపించి.. విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో వీసీ డాక్టర్ సారథివర్మ, ప్రో వీసీలు డాక్టర్ వెంకట్రామ్, రాజశేఖరరావు, ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ రాజశేఖరరావు, డాక్టర్ మాధవ్, కన్వీనర్లు డాక్టర్ వి.రాజేష్, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ ఎం.కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


గేయాన్ని ఆలపిస్తున్న సినీ గాయని గీతామాధురి


విద్యార్థినుల నృత్య ప్రదర్శన

విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

వసతుల కల్పనకు సమష్టి కృషి జరగాలి : ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

గుంటూరు కార్పొరేషన్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): శ్రీశారదానికేతన్ కల్పిస్తున్న అవకాశాలను అంది పుచ్చుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. శనివారం శారదానికేతన్‌లో ఆరు అదనపు గదుల నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. మహిళా సాధికారత కోసం వందేళ్ల క్రితమే ఉన్నవ లక్ష్మీనారాయణ, లక్ష్మీబాయమ్మ కృషి చేశారన్నారు. అందులో భాగంగా బాలికా విద్య కోసం 1922లో శ్రీ శారదా నికేతనమును నెలకొల్పి వసతి, భోజన సదుపాయాన్ని కల్పించడం చారిత్రక కర్తవ్యంగా పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. శారదానికేతన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు.. దాతలు సహృదయంతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ.. మహిళలకు సరైన అవకాశాలు కల్పించి సమానత్వం వైపు కృషి జరగాలన్నారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ.. శారదానికేతన్ అభివృద్ధికి దాతల సహారాన్ని వివరిస్తూ.. కృతజ్ఞతలు తెలిపారు. అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనా రాయణ మాట్లాడుతూ.. 1902 లోనే కందుకూరి వీరేశలింగం స్ఫూర్తితో ఉన్నవ దంపతులు గుం టూరులో వితంతు వివాహం జరిపించారని, స్వా తంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లారన్నారు. నాటి దళితుల స్థితిగతులను ప్రతిబింబిస్తూ మా లపల్లి నవలను ఉన్నవ లక్ష్మీనారాయణ రచించారన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అత్యున్నత స్థాయి కలిగిన 10 పుస్తకాల్లో మాలపల్లి ఒకటని తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ ఉన్నవ దంపతుల జీవిత ఘట్టాలను, శ్రీ శారదానికేతన్ అభివృద్ధి క్రమాన్ని వివరించారు. ఉన్నవ దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రమణ బృందం ఆలపించిన దేశభక్తి గీతాలు విద్యార్థులలో ఆలోచనలను రేకెత్తించాయి. ఈ కార్యక్రమంలో శర్వాణి రెడీమిక్స్ అధినేత పెద్దిరెడ్డి గోపాలరెడ్డి, జె.కె.సి కళాశాల సెక్రటరీ జాగర్లమూడి మురళీమోహన్, కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్, మానవత చైర్మన్ పావులూరి రమేష్, శారదానికేతనము పూర్వ ప్రిన్సిపాల్ కోగంటి శ్రీరంగనాయకి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీహెచ్ శ్రీనివాసులు, కరస్పాండెంట్ టి.శ్రీనివాస్, పూర్వ కరస్పాండెంట్ జి. శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ పి. కోటి రత్నం, హెడ్ మాస్టర్ ఎన్. ఉషా కుమారి, ఎం. లక్ష్మీ రాధ, సెక్రటరీ పి.సునీత రజిని, ప్రముఖ రచయిత పెద్ది సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, పుస్తకావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆలపాటి, ఎమ్మెల్యే మాధవి తదితరులు

స్త్రీ శక్తి పథకం అమలుపై నిఘా!

● ఆర్టీసీ సర్వీసుల్లో టీటీఐల విస్తృత తనిఖీలు ● కండక్టర్ల సస్పెన్షన్లతో ఆర్టీసీలో కలకలం
● ట్రిప్పులు, సర్వీసులు పెంచాలంటోన్న సిబ్బంది

గుంటూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించేలా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకంపై ఆర్టీసీ నిఘా విభాగం రంగంలోకి దిగింది. అమలు తీరు తెన్నులపై నిశితంగా గమనిస్తోంది. పథకం అమలు మాటున ఎక్కడా అవకతవకలకు తావులేకుండా టీటీఐలు నిరంతరం తనిఖీలు చేస్తున్నారు. ఇటీవల కొందరు కండక్టర్లు పురుషులకు కూడా స్త్రీ శక్తి పథకం కింద జీరో ఫెయిర్ టిక్కెట్లు ఇవ్వడం, వారిని సస్పెండ్ చేయడం ఆర్టీసీలో కలకలం రేకెత్తిస్తోంది. స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో, సిటీ మెట్రో, ఎక్స్‌ప్రెస్ సర్వీసుతో మొత్తం 5 కేటగిరీల సర్వీసులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. ఈ పథకంలో భాగంగా బస్సు ఎక్కిన మహిళలకు జీరో ఫెయిర్ టిక్కెట్లను అందజేయాల్సి ఉంటుంది. మహిళా ప్రయా ణికులు తమ ఆధార్ వంటి ఏదైనా గుర్తింపు కార్డులు కండక్టర్‌కు చూపించాల్సి ఉంటుంది. గుర్తింపు కార్డులు చూసి జీరో టిక్కెట్లు అందజేయాలి. బస్సు ఎక్కిన మహిళలకు జీరో ఫెయిర్ టిక్కెట్లను అందజేయాల్సి ఉంటుంది.



విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు

స్త్రీ శక్తి పథకంపై నిఘా పటిష్టం చేసిన అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేశారు. ప్రధానంగా అల్ట్రా పల్లెవెలుగు, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌లలో ట్రావెలింగ్ టిక్కెట్ ఇన్‌స్పెక్టర్ (టీటీఐ)లు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఇటీవల నలుగురు కండక్టర్‌లపై సస్పెన్షన్ వేటు పడిన తర్వాత అటువంటి సంఘటనలు పునరావృతం కావడం లేదని చెబుతున్నారు. అసలు రద్దీ సమయాల్లో పొరపాటుగా జీరో టిక్కెట్లు ఇచ్చారా? లేక కావాలనే నగదు తీసుకొని జీరో టిక్కెట్లు ఇచ్చారా అనే అంశంపై విచారణ కూడా జరుగుతోందని డీపీటీవో విమల పేర్కొన్నారు.

సర్వీసులు, ట్రిప్పులు పెంచాలి

స్త్రీ శక్తి పథకం అమలు తర్వాత బస్సుల్లో ఆక్యుపెన్సీ గణనీయంగా పెరుగుతోంది. గతంలో బస్సుకు 40 నుంచి 50 వరకు టిక్కెట్లు జారీ చేసిన కండక్టర్లు ఇప్పుడు 90 నుంచి 100 మందికి పైనే ప్రయాణికులకు ట్రిప్పు ట్రిప్పుకు జారీ చేయాల్సి వస్తోందని ఉద్యోగ సంఘాల నాయకులు చెబుతున్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సర్వీసులు పెంచాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆక్షేపిస్తున్నారు. మరో వైపు ట్రిప్పులు కూడా పెంచడం లేదని, ఫలితంగా ఒక వైపు ప్రయాణికులు, కండక్టర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. టిక్కెట్ల జారీలో ఇబ్బందులు పడుతున్న కండక్టర్లు తీవ్ర మనోవేదనతో విధులు నిర్వహి స్తున్నారని వాపోతున్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11226, 99854 11220
99852 07026

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

వినుకొండ, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో వినుకొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎస్‌ఐ వినీలా, సిబ్బంది, శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సుబ్బారావు, కరస్పాండెంట్ మరియు తెలుగు లెక్చరర్ ఎమ్మెస్సార్ ఆంజనేయులు పాల్గొన్నారు.



ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ చేస్తున్న అధికారులు, గ్రామస్థులు

మద్యపానం జోలికి ఎవరూ వెళ్లొద్దు

● సీఐ వెంకటేశ్వర్లు

ఈపూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మద్యపానం ఆరోగ్యానికి హానికరమని ఎవరూ దాని జోలికి వెళ్లొద్దని ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ డి.వెంకటేశ్వర్లు అన్నారు. కేర్ ప్రోగ్రాంలో భాగంగా రొంపిచర్ల, ఈపూరు మండలాల్లో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యపానం సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. నాటుసారా, గంజాయి విక్రయించే వారి గురించి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

అన్నవరప్పాడులో వైభవంగా ప్రతిష్ఠా మహోత్సవాలు

రొంపిచర్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్నవరప్పాడు గ్రామంలో శనివారం వినాయకుడు, వేంకటేశ్వరస్వామి, పరమేశ్వరుడు, నందీశ్వరుడు, చండీశ్వరుడు, కలశ ప్రతిష్ఠా మహోత్సవాలు వైభవంగా జరిగాయి. ప్రత్యేక అలంకరణల్లో ఉన్న స్వామి వార్లను భక్తులు దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

● శ్రీ వెంకటేశ్వర యోగా కేంద్రం ప్రధాన గురువు వెంకటేశ్వరరావు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): శరీరానికి, మనస్సుకు, బుద్ధికి, ఆత్మకు యోగ లాభాన్ని చేకూరుస్తుందని శ్రీవెంకటేశ్వర యోగ సేవా కేంద్రం ప్రధాన గురువు ఆతుకూరి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం నరసరావుపేటలోని పట్టాభి రామస్వామి ఆలయం ప్రాంగణంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో 189వ ఉచిత యోగ శిక్షణ శిబిరం ముగింపు ఆనంద మహోత్సవం జరిగింది. శిక్షణకు 30 రోజులపాటు హాజరైన యోగా అభ్యాసకులకు నరసరావుపేటశాఖ నిర్వాహకులు కూనిశెట్టి వెంకట జనార్థనరావు, కన్వీనర్ కూనిశెట్టి అనురాధ జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సహాయ గురువులు మల్లేశ్వరి, అడ్డగిరి రమేష్, పొలిమేర వెంకటరెడ్డి, లక్ష్మి, చ సత్యనారాయణ పాల్గొన్నారు.

ముగిసిన యోగా శిక్షణ

నరసరావుపేట పట్టణం రావిపాడు రోడ్డులోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న 8వ యోగా శిక్షణా శిబిరం ముగిసింది. కార్యక్రమంలో ప్రధాన గురువు అతుకూరి వెంకటేశ్వరరావు ప్రసంగించారు. అతిథులుగా గంగూరి శ్రీనివాసరావు, మేళ్లచెరువు వీరాంజనేయులు, ఎంఏఎం సంస్థల చైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు, మార్కెట్‌యార్డు చైర్మన్ పూనాటి శ్రీనివాసరావుచ, బీఎస్ఎన్ఎల్ మేనేజర్ గుంటుపల్లి చంద్రశేఖర్, నిర్వాహకులు జల్లి శ్రీనివాసరావు, సహాయ గురువు సాంబశివరావు, నాగ లక్ష్మయ్య పాల్గొన్నారు.

యోగా పోటీలకు శ్రీగోపి ఎంపిక

ఈపూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మీ వ్యాయామ కళాశాల విద్యార్థి శివరాత్రి శ్రీగోపీ అంతర విశ్వవిద్యాలయాల యోగా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చుండూ వెంకటరావు తెలిపారు. ఏఎన్‌యూలో జరిగిన అంతర కళాశాలల పోటీలలో ప్రతిభ కనబరిచి పురుషుల యోగా జట్టుకు ఎంపికైనట్లు చెప్పారు. నవంబరు 24 నుంచి చెన్నైలోని వెల్స్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీలో జరిగే అంతర కళాశాలల పోటీలలో ఏఎన్‌యూ తరపున పాల్గొంటాడన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ

తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన శిక్షణ తరగతులు

నరసరావుపేట రూరల్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఈసీఈ తృతీయ సంవత్సరం విద్యార్థులకు అర్డినో ప్రోగ్రామింగ్‌పై శిక్షణ ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి.నారాయణ తెలిపారు. ఈ శిక్షణా తరగతులలో విద్యార్థులకు మైక్రోలింక్ పెరిఫరల్ కంట్రోలర్స్ కంపెనీ ప్రతినిధులు అర్డినో ప్రోగ్రామింగ్, ఆటోమిషన్, బేసిక్ సెన్సార్స్, తదితర అంశాలపై ఆరు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్&సెక్రటరీ రావెల సత్యనారాయణ, కంపెని ప్రతినిధులు టి.గోవిందరావు, డాక్టర్ టి. జగదీష్, డాక్టర్ కాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పెద్దచెరువులో ఉచిత వైద్య శిబిరం

నరసరావుపేట రూరల్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పెద్ద చెరువు 9వ లైనులో నార్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఊపిరితిత్తులు, శ్వాసకోసవ్యాధులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ నార్ల మారుతిబాబు తెలిపారు. శిబిరంలో పల్మనాలజి వైద్యులు డాక్టర్ కొల్లి కృష్ణచైతన్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అంజేస్తారని చెప్పారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2వరకు జరిగే శిబిరాన్ని పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు అలవాలలో..

రొంపిచర్ల, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని అలవాల గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వెన్నా రవీంద్రారెడ్డి శనివారం తెలిపారు. స్వర్గీయ వెన్నా బాలకోటిరెడ్డి యూత్ ఆధ్వర్యంలో మాక్స్‌కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మ్యాజిక్ డ్రెయిన్‌తో.. మురుగు సమస్యకు చెక్

● నాలుగు గ్రామాల్లో ప్రయోగాత్మకంగా నిర్మాణం

వినుకొండ, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మ్యాజిక్ డ్రెయిన్‌తో గ్రామాలో మురుగు సమస్య ఇక శాశ్వతంగా తీరనుంది. గ్రామాల్లో కాలువల వ్యవస్థ అంతంత మాత్రంగానే ఉంటుంది, అక్కడ ఉండేవన్నీ ఓపెన్ డ్రెయిన్‌లు కావడంతో నిర్వహణ లేక చెత్తాచెదారం పేరుకుపోతుంటుంది. దాంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ క్రమంలో పారిశుధ్యం మెరుగుపరిచే కార్యక్రమంలో భాగంగా మురుగు సమస్యకు చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయోత్మకంగా మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టింది. ఇంట్లో ఉపయోగించే నీరు



గుండెపల్లిలో డ్రెయిన్‌ల నిర్మాణపనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ తదితరులు (ఫైల్)

వెంటనే భూమిలోకి ఇంకిపోయేలా వీటిని డిజైన్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన మ్యాజిక్ డ్రెయిన్ విజయవంతం కావడంతో దీన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నారు. పల్నాడు జిల్లాలోని నాలుగు గ్రామాల్లో ఈ మ్యాజిక్ డ్రెయిన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. దుర్గి మండలంలోని ఓబులేసుపల్లె, క్రోసూరు మండలంలోని గాదెవారిపాలెం, చిలకలూరిపేట మండలంలోని తాతపూడి, ఈపూరు మండలంలోని గుండేపల్లి గ్రామాలలో మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులు వీటికి కేటాయిస్తున్నారు.

జీఎస్టీ తగ్గింపుతో అన్ని వర్గాలకు మేలు: ప్రత్తిపాటి

● చిలకలూరిపేటలో జీఎస్టీ ఉత్సవ్

చిలకలూరిపేట, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రేట్లను తగ్గించడంతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. దీని వల్ల ముఖ్యంగా పేద, మధ్య, దిగువ తరగతి ప్రజలు, వ్యవసాయ కూలీలు ఎంతో సంతోషిస్తున్నారని పేర్కొన్నారు. పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లో నిర్వహించిన జీఎస్టీ ఉత్సవ్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆ ప్రాంతంలోని పాలు దుకాణాలను సందర్శించి వినియోగదారులు, వర్తకులతో మాట్లాడారు. ఆయా దుకాణాలలో జీఎస్టీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గింపుతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. ఈ నెల 16న రాష్ట్ర ప్రభుత్వం కర్నూలులో నిర్వహించే జీఎస్టీ ఉత్సవ్ లో ప్రధాని మోదీ స్వయంగా పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్



చిలకలూరిపేటలోని వస్త్ర దుకాణంలో జీఎస్టీ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

రఫాని, పట్టణ టీడీపీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ పాల్గొన్నారు.

రైతులకు పారదర్శకంగా ఎరువుల పంపిణీ

● శావల్యాపురం సొసైటీ చైర్మన్ విశ్వనాథం



ఎరువులు పంపిణీ చేస్తున్న చైర్మన్ విశ్వనాథం

వేల్పూరు (శావల్యాపురం), అక్టోబరు11 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఎరువులను విడతలవారీగా పారదర్శకంగా పంపిణీ చేస్తున్నట్లు సొసైటీ చైర్మన్ గడిపూడి విశ్వనాథం తెలిపారు. శావల్యాపురం సొసైటీ పరిధిలోని వేల్పూరులో శనివారం అధికారులు, నాయకులతో కలసి రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. చైర్మన్ విశ్వనాధం మాట్లాడుతూ, వేల్పూరు సొసైటీకి 39.6 టన్నుల యూరియా రాగా రైతులందరికీ పారదర్శకంగా అందజేశామని చెప్పారు. రైతులు అవసరాన్ని బట్టి దశలవారీగా ఎరువులు తీసుకుంటే అందరికీ సమృద్ధిగా అందుతాయన్నారు. ఇన్‌చార్జి ఏవో రామినేని రామారావు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలను ఈ నెల 25లోగా ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో జాలాది నాగప్రసాద్, వేల్పూరు టీడీపీ అధ్యక్షుడు ఓబూరి మల్లికార్జునరావు, టీడీపీ నాయకులు మారాసు రామయ్య, బోడెపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు

● వినుకొండ రూరల్ సీఐ బ్రహ్మయ్య

శావల్యాపురం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఎవరైనా లేనిపోని గొడవలు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే చట్టపరంగా కఠినమైన చర్యలు తప్పవని వినుకొండ రూరల్ సీఐ బ్రహ్మయ్య హెచ్చరించారు. విజువల్ పోలీస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్ఐ లోకేశ్వరరావుతో కలసి శావల్యాపురం సెంటర్‌లో శనివారం ట్రాఫిక్‌ను పర్యవేక్షించారు. రూరల్ సీఐ మాట్లాడుతూ, వినుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ



ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తున్న రూరల్ సీఐ బ్రహ్మయ్య

వారి సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తున్నామని, గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే వెంటనే పోలీసులకు ఫోన్ చేసి చెప్పవచ్చన్నారు.

కబడ్డీ క్రీడాకారుడికి వశిష్ట కళాశాల ప్రోత్సాహం

నరసరావుపేట కల్చరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి). భారత్ తరపున అండర్-18 విభాగంలో ఆసియా కబడ్డీ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న గద్దె హరీశ్‌కు పట్టణానికి చెందిన వశిష్ఠ కళాశాల యాజమాన్యం స్పాన్సర్‌గా వ్యవహరిస్తోందని శనివారం కళాశాల డైరెక్టర్ మద్దుల నరేశ్‌కుమార్ ప్రకటించారు. ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం పాపన్నపాలెం గ్రామానికి చెందిన హరీష్‌కి ప్రోత్సాహం అందించేందుకు తమ కళాశాల ముందుకొచ్చిందని చెప్పారు. కళాశాల పీడీ సురేశ్ శిక్షణతో అతడు ఈ స్థాయికి ఎదిగాడని తెలిపారు. త్వరలో బహ్రెయిన్‌లో జరిగే 3వ ఆసియా కబడ్డి పోటీలలో హరీశ్ పాల్గొననున్నట్లు నరేశ్



హరీశ్‌ను అభినందిస్తున్న వశిష్ట కళాశాల యాజమాన్యం

కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్‌లు మద్దుల కోటేశ్వరరావు, నర్రా శేషగిరిరావు, రాష్ట్ర కబడ్డీ సెక్రటరీ యలమంచిలి శ్రీకాంత్, నల్లపాటి శ్రీకాంత్, భవిరిశెట్టి మదన రాజారావు, ప్రిన్సిపాల్ శివ నాగేశ్వరరావు ఇతర అధ్యాపక సిబ్బంది హరీశ్‌ను అభినందించారు.

మానువుడే దానవుడు పుస్తకావిష్కరణ

శావల్యాపురం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా ప్రధానకార్యదర్శి సంద్రపాటి చలపతిరావు రాసిన మానవుడే దానవుడు పుస్తకాన్ని శావల్యాపురంలోని శ్రీ రామ పబ్లిక్‌స్కూల్‌లో అఖిలపక్ష నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ, మనిషి మహనీయుడుగా ఎదగాలంటే ఆధునిక, శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చుకోవాలని, రాజ్యాంగబద్ధంగా చట్టానికి లోబడి జీవించాలని, మూఢనమ్మకాలను వ్యతిరేకించాలని, కుటుంబవృత్తి, ఉద్యమ జీవితాలను సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ విషయాలన్నింటినీ ప్రజలకు తెలియజేసేందుకే ఈ పుస్తకాన్ని రచించినట్లు చెప్పారు. అఖిలపక్ష నాయకులు కేవీఆర్ మోహన్‌చంద్, ముంద్రు హనుమంతరావు, నడింపల్లి చినలక్ష్మయ్య, బోయపాటి వెంకట్రాయుడు, భువనగిరి వెంకటేశ్వర్లు, వెంకయ్య, శ్రీనివాస్‌సింగ్ పాల్గొన్నారు.

నేటి నుంచి అయ్యప్పస్వామి ఆలయంలో స్వాములకు భిక్ష

నరసరావుపేట రూరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాలపాడురోడ్డు లోగల అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆదివారం నుంచి మాల ధరించిన స్వాములకు ఉదయం బిక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు హరి గురుస్వామి తెలిపారు. నరసరావుపేట పట్టణం, చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన స్వాములు అయ్యప్పస్వామిని దర్శించుకుని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ముగిసిన టీఎంఐ-2 వర్క్‌షాప్

నరసరావుపేట టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న టీఎంఐ-2 టెక్నికల్ వర్క్‌షాప్ ముగిసిందని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ వర్క్‌షాప్‌లో బీపీఎం, సాఫ్ట్ స్కిల్స్, బ్యాంకింగ్ ఇంటర్వ్యూ స్కిల్స్, ఎంప్లాయిబులిటీ స్కిల్స్ తదితర అంశాలలో శిక్షణ అందించినట్లు చెప్పారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్‌లు అందజేసినట్లు టీఎంటీ-2 మేనేజర్ ఎస్‌కే ఇమ్రాన్ తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, టీపీవో ఎం బాలకోటయ్య, క్రాంతి, కే వెంకటరమణ, బీకాం, బీబీఏ ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.



వర్క్‌షాప్‌లో పాల్గొన్న మేనేజర్ షేక్ ఇమ్రాన్, విద్యార్థులు, అధ్యాపకులు



నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు

కార్మికుల హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వం

● శ్రమను దోపిడీ చేస్తున్నారంటూ సీఐటీయూ నిరసన

● బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్

నరసరావుపేట రూరల్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పని గంటలు పెంచిన ప్రభుత్వ నిర్ణయం దుర్మార్గమని సీఐటీయూ పల్నాడు జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ అన్నారు. ఈమేరకు నరసరావుపేటలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ, కార్మికుల శ్రమను దోపిడీ చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. కార్మిక వర్గాన్ని అణచివేసి దేశ సంపదను కార్పొరేట్‌లకు కట్టబెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధానకార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ, 8 గంటల పనిదినాన్ని 13 గంటలకు పెంచుతూ అసెంబ్లీలో పెట్టిన బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ మాట్లాడుతూ, ఈ బిల్లు అమలైతే కార్మికులు యాజమాన్యాలకు బానిసలుగా మారే పరిస్థితి వస్తుందన్నారు. శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కోశాధికారి డి.శివకుమారి మాట్లాడుతూ, మహిళలకు పట్టపగలే రక్షణ లేదని, ఇక రాత్రి సమయంలో పనిచేయాలనే నిబంధన ఎలా పొందుపరిచారని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీఐటీయూ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు గుంటూరు విజయకుమార్, సీఐటీయూ మండల నాయకులు షేక్ సిలార్‌మసూద్, కౌలు రైతుసంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు కామినేని రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు కొమ్ముల నాగేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు రబ్బాని, సుభాష్ చంద్రబోస్, మిరపకాయల రాంబాబు, బత్తుల బాల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి యోగా పోటీలకు ఐదుగురి ఎంపిక

నాదెండ్ల, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): నాదెండ్లలోని జడ్పీ హైస్కూలుకు చెందిన ఐదుగురు విద్యార్థులు జిల్లాస్థాయి యోగాపోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం నిర్మల తెలిపారు. నరసరావుపేటలో జరిగిన డివిజన్ స్థాయి యోగా పోటీల్లో తమ పాఠశాల నుంచి 15మంది విద్యార్థులు పాల్గొనగా అండర్-14 విభాగంలో సాత్విక్, కార్తిక్, అండర్-17 బాలికల విభాగంలో మహేశ్వరి, వెంకటసాయి, అండర్-19 బాలికల విభాగంలో అనూష ప్రథమ స్థానం సాధించి జిల్లా పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. వీరికి శిక్షణ ఇచ్చిన పీడీ హనిమిరెడ్డి, పీఈటీలు అమీర్ హుస్సేన్‌లను ఆమె అభినందించారు.

అంతర్జాతీయ బాలికా దినోత్సవ ర్యాలీ



లింగారావుపాలెంలో బాలబాలికలతో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలు

యడ్లపాడు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగారావుపాలెంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా చిన్నారులతో కలసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం పి.పార్వతి, అంగన్‌వాడీ కార్యకర్తలు టి.పున్నమ్మ, బి.అనూరాధలు మాట్లాడుతూ, ఆడపిల్ల లేని ఇల్లు చందమామ లేని ఆకాశం వంటిదని, వారిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ర్యాలీలో గ్రామపెద్దలు, ఆయాలు పాల్గొన్నారు.

మట్టిరోడ్లకు మహర్దశ

● పల్నాడు జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు హనుమంతరావు

శావల్యాపురం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు చొరవతో శావల్యాపురం మండలంలోని వివిధ గ్రామాల్లో పొలాలకు వెళ్ళే మట్టిరోడ్లకు మహర్దశ కలిగిందని పల్నాడు జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షుడు గోరంట్ల హనుమమంతరావు అన్నారు. మండలంలోని కనమర్లపూడిలో జరుగుతున్న మట్టిరోడ్ల మరమ్మతులను ఆయన శనివారం పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.2.50లక్షలు కేటాయించడమే కాక తన సొంత నిధులతో పొక్లెయిన్‌ను పంపి రోడ్లను బాగు చేయించారని తెలిపారు. రైతుల భాగస్వామ్యంతో మొత్తం రూ.4లక్షలతో మరమ్మతులు పూర్తి చేశామన్నారు.

పంట మార్పిడితో నాణ్యమైన దిగుబడులు

● జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు



మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ మక్కెన

ఈపూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రైతులు పంటమార్పిడి పద్ధతిని పాటించడం ద్వారా నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పేర్కొన్నారు. మండలంలోని ఊడిజర్ల గ్రామంలో ఎపర్డ్ సంస్థ ఆధ్వర్యంలో పంటలకు రసాయన రహిత (బయో ఆర్గానిక్) పురుగు మందుల వినియోగం గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ, భూమి ఆరోగ్యంగా ఉండాలంటే పంటమార్పిడి పాటించాలన్నారు. పంటలకు అధిక మోతాదులో ఎరువులు, పురుగు మందులు వాడటాన్ని తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. ఏడీఏ రవికుమార్, కార్యక్రమంలో ఏవఆర్ రామారావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రావర్ల జగ్గారావు, అంగలూరు, ఈపూరు సొసైటీ అధ్యక్షుడు తిరుమలశెట్టి బాలయ్య, విడపలపాటి హనుమయ్య, సర్పంచ్ గోనుగుంట్ల శ్రీనివాసరావు, యాతకుంట ఆదిరెడ్డి, పాపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, చాగంరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆయా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌కు ఎమ్మెల్యే అరవిందబాబు కానుక

● సొంత నగదుతో కొత్త ఆటో అందజేత



సుబ్బారావుకు ఆటో అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఓ ఆటో డ్రైవర్ కలను సాకారం చేశారు. తన సొంత డబ్బుతో ఓ ఆటోను కొని అతనికి కానుకగా అందజేశారు. ఒకటో వార్డుకు చెందిన ఆవుల సుబ్బారావు సొంత ఆటోలేక కుటుంబపోషణకు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యేకు వివరించాడు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన సొంత నిధులతో అతడికి ఆటో కొని అందజేశారు. దీంతో సుబ్బారావు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సుబ్బారావును ఆటో ఎక్కించుకొని పట్టణంలో కలియతిరిగారు. సుబ్బారావుకు గుండె శస్త్రచికిత్స జరిగిందని, అతడికి ఎక్కువ రిస్కు లేకుండా బ్యాటరీ ఆటో కొనిచ్చామని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌజన్, ఇమామ్‌లకు గౌరవ వేతనం చెల్లించాలి

నాదెండ్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మసీదుల్లో పని చేసే ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని ముస్లిం వెల్ఫేర్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి షేక్ బాజీ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన గౌరవ వేతనాన్ని పెంచి ఇస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వేతనాలు చెల్లించాలని కోరారు. గౌరవ వేతనం ఇవ్వక పోవటంతో వారు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఇవ్వాలని బాజీ డిమాండ్ చేశారు.

రంగస్థల కళాకారుడు నాగభూషణం మృతి

మండలంలోని గణపవరం గ్రామానికిచెందిన రంగస్థల కళాకారుడు, సీఆర్ కళాశాల విశ్రాంత ఉద్యోగి పంచుమర్తి నాగభూషణం(70) అనారోగ్యంతో శనివారం కన్నుమూశారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

